Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక : 181 | సోమవారం, మార్చి 11 2024 | పేజీలు - 8 | వెల : 3 రూ/..




## తెలంగాణ తర్వాత సీఎం నేనే.. ఇట్స్ మై ఛాలెంజ్.. అదే ప్లాన్‌లో ఉన్నా: బీజేపీ ఎమ్మెల్యే

హైదరాబాద్: తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇప్పటికే అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతుంటే.. బీజేపీ నేతలు సంచలన సవాళ్లు విసురుతూ ప్రజలను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాను గెలవకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి.. కేసీఆర్, రేవంత్ రెడ్డిని ఓడించిన బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి.. ఇప్పుడు మరో ఛాలెంజ్ చేసి.. ఆసక్తికర చర్చకు తెరలేపారు.తెలంగాణలో రాజకీయాలు మామూలుగా లేవు. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీలు దూకుడు పెంచాయి. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల నుంచి ముఖ్య నాయకుల వరకు.. సంసిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే.. ఓవైపు అధికార ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తుంటే.. మరోవైపు బీజేపీ నేతల ఛాలెంజ్‌లు ఆసక్తిని అంతకంతకు పెంచుతున్నాయి. కాగా.. ఇప్పటికే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కూమార్.. మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ.. లోక్ సభ ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాననంటూ సవాల్ విసిరి.. తీవ్ర చర్చకు తెరలేపారు. కాగా.. ఇప్పుడు మరో బీజేపీ ఎమ్మెల్యే చేసిన ఛాలెంజ్.. ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఛాలెంజ్ చేసి మరీ.. ఒక సీఎంను, ఒక సీఎం అభ్యర్థిని ఓడగొట్టిన కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి.. ఇప్పుడు మరో సంచలన సవాల్

### ఇందిరమ్మ ఇండ్లకు

# నేడే శ్రీకారం..!

### భద్రాచలంలో ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్‌తెలంగాణ వీణ :** ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు గ్యారంటీలు అమలు చేసిన కాంగ్రెస్? సర్కార్? మరో గ్యారెంటీ అమలు కు సిద్ధమైంది. నేడు భద్రాచలంలో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా సొంత ఇళ్లులేని వారికి రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. ఆరుగురు సహచర మంత్రులతో కలిసి నేడు ఉదయం యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోనున్న సీఎం..నేటి నుంచి ప్రారంభమయ్యే యాదాద్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొననున్నారు. యాదాద్రి దర్శనం అనంతరం సీఎం నేరుగా భద్రాచలం వెళ్తారు.అక్కడ మద్యాహ్నం మార్కెట్ యార్డ్ గ్రౌండ్‌లో జరిగే సభలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్నిప్రారంభిస్తారు. తర్వాత అధికారులతో కలిసి భద్రాచలం ఆలయ అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు మణుగూరు ప్రజాదీవెన సభలో రేవంత్ పాల్గొంటారు. ఈ సభలో ప్రసగించిన అనంతరం సాయంత్రం 5 గంటలకు హెలికాప్టర్ లో బేగంపేటకు చేరుకుంటారు. కాగా ఇందిరమ్మ ఇండ్ల పథకం విధివిధానాలు,నిబంధనలను తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద సొంత స్థలం ఉండి ఇళ్లు లేని వారికి ఇళ్లు కట్టుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. ఈ పథకాన్ని మొదటగా నియోజకవర్గానికి 3,500 మంది అర్హులను ఎంపిక చేసి ఆర్థిక సాయాన్ని అందించనున్నారు. ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఇప్పటికే మూడు నమూనాలను కూడా సిద్ధం చేసింది.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్ స్పందన



**హైదరాబాద్‌తెలంగాణ వీణ :** ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నన్ను పట్టుకొని మల్కాజిగిరికి ఈటల రాజేందర్ కు సంబంధం ఏంటి అని అడుగుతున్నాడు. ఈటల రాజేందర్ అనేటోడు ఒక కులానికో, ప్రాంతానికో, మతానికి సంబంధించిన బిడ్డ కాదు.ఈ 22 సంవత్సరాల కాలంలో తెలంగాణ మట్టిబిడ్డగా, తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఈ స్థాయికి వచ్చిన బిడ్డను. ఎవరి మీద పడితే వారి మీద, ఏది పడితే అదే... చప్పట్లు కొట్టగానే రెచ్చిపోయి మాట్లాడేవారు కొంతమంది ఉంటారు. కానీ ముందుంది ముసళ్ళ పండగ.ఈ రాష్ట్రంలో తొలి ఆర్థికమంత్రిగా వచ్చినప్పుడు శూన్యం నుంచి ఒక బడ్జెట్ తెచ్చుకున్నాం. ఈనాడు ఈ రాష్ట్ర ఆర్థికస్థితి ఏముందో, ఏం కాగలదో చెప్పగలిగే సత్తా నాకుంది. కానీ మూడు నెలలకే ఎవరి మీద విమర్శ చేయకూడదు కాబట్టి చేయడంలేదు. నా మొత్తం రాజకీయ జీవితంలో ఏ నాయకుడి మీదగానీ, ఏ పార్టీ మీదగానీ వ్యక్తిగతమైన దూషణలు చేయలేదు. నేను సంస్కారం ఉన్నవాడిని.ఏ పొలిటికల్ లీడర్ చాలా ఎవాల్వ్ ఉండాలి, ఉన్నతంగా ఉండాలి. సంకుచితంగా ఉండేవాడు పొలిటికల్ లీడర్ కాదు.పొలిటికల్ లీడర్ సంకుచితవాది, డైరెక్షన్ లేని వాళ్ళు అయితే వ్యవస్థ కూలిపోద్ది అని నమ్మే వాడిని నేను, అలాంటి చిన్న, కురుస నాయకులు గురించి నేను మాట్లాడను.తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి రాసుకున్నోడికి తెలవదు, విన్న మనకు కూడా తెలుసుకునే ఆస్కారం లేకుండా పోయింది.

### కవిత సంచలన నిర్ణయం

### భారత జాగృతి

## కమిటీలన్నీ రద్దు

**హైదరాబాద్‌తెలంగాణ వీణ :** భారత జాగృతి అధినేత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత జాగృతి కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు అధ్యక్షురాలు కవిత ఆదివా రం ప్రకటించారు. విదేశీ, జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు కవిత తెలిపారు. కమిటీల రద్దు తక్షణమే అమలులోకి వస్తుందని కవిత స్పష్టం చేశారు. అయితే కమిటీల రద్దుకు సంబంధించి కారణాలు తెలియాల్సి ఉంది. కాగా, గతంలో టీఆర్ఎస్ పార్టీ భారత్ రాష్ట్ర సమితిగా మారిన నేపథ్యంలో తెలంగాణ జాగృతిని భారత్ జాగృతిగా మార్చారు కవిత. ఈ క్రమంలోనే భారత్ జాగృతి కమిటీలను వేశారు. పలు రాష్ట్రాలకు కూడా కమిటీల బాధ్యులను ప్రకటించారు.

### తెలంగాణ బాపు కేసీఆర్ కాదు..

## అసలైన బాపు

# ఆయనే..

### ఉద్యోగ సంఘాలకు హామీ ఇచ్చిన సీఎం రేవంత్



**హైదరాబాద్‌తెలంగాణ వీణ :** తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భం గా.. సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనకు తానుగా తెలంగాణ బాపుగా ప్రకటించుకున్నారని.. తెలం గాణకు అసలైన బాపు సిద్ధంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశా రు. మరోవైపు.. గవర్నర్‌తో మాట్లాడి ప్రొపెసర్ కోదండరాంను శాసన మండలికి పంపిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణకు బాపునని మాజీ సీఎం కేసీఆర్ తనకు తానే చెప్పుకుంటున్నాడని.. అలా చెప్పుకునేందుకు కనీసం పోలిక అయినా ఉండాలంటూ సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణకు అసలైన బాపు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ ఒక్క రాజకీయ పార్టీ తామే సాధించామని చెప్పుకున్నా అది అసంబద్ధమవుతుందని చెప్పు కొచ్చారు. విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు కలిసికట్టుగా పోరాటం చేయటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని వివరించారు.ఉద్యమంలో ఒక్క చుక్క కూడా రక్తం చిందించకుండా తెలంగాణ సాధించామంటూ.. కేసీఆర్ పచ్చి అబద్దాలు చెప్పుకుంటారని రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబంలో రాష్ట్రం కోసం ఎవరి రక్తం చిందలేదేమో కానీ.. కానిస్టేబుల్ కిష్టయ్య లాంటి వారు ఎంతో మంది రక్తాన్ని చిందించారని గుర్తు చేసుకున్నారు. శ్రీకాం తాచారి లాంటి ఉద్యమకారులేంతో మంది మాంసపు ముద్దలుగా మారా రని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు.. గవర్నర్ తమిళిసైతో మాట్లాడి ప్రొఫెసర్ కోదండరాంను శాసన మండలికి పంపుతామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన ఎమ్మెల్సీగా ఉంటే శాసన మండలికే గౌరవమని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఆత్మను గౌరవించకపోతే సమాజం మనల్ని క్షమించదన్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో ఆదాయం దారుణంగా పడిపోయిందని తెలిపిన సీఎం.. కేవలం లిక్కర్‌పైనే రాష్ట్రం ఆధారపడేలా కేసీఆర్ పదేళ్ల పాటు పాలన సాగించారని దుయ్యబట్టారు రేవంత్ రెడ్డి.

### కేసీఆర్ పార్టీతో పొత్తుకు బీఎస్పీ అధినేత్రి మాయావతి

# గ్రీన్ సిగ్నల్

- మాయావతి సంచలన ట్వీట్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక ప్రకటన
- తెలంగాణలో బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తు
- క్లారిటీ ఇచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- త్వరలో సీట్ల పంపకాలపై చర్చలు



**హైదరాబాద్‌తెలంగాణ వీణ :** తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీతో పొత్తుపై బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీతో పొత్తు కొనసాగుతుందని అన్నారు. ఈ విషయంలో పార్టీ అధినేత్రి మాయావతి నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు. శనివారం మాయవతి చేసిన ట్వీట్‌ను చాలా మంది తప్పుగా అర్థం చేసుకున్నారని ఆమె మరో ట్వీట్ చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీతో పొత్తుకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి ఒప్పుకోలేదంటూ వస్తున్న వార్తలకు బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెరదించారు. 'తెలంగాణ ప్రజలకు గొప్ప శుభవార్త !' అంటూ ట్విట్టర్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పొత్తుకు మాయావతి ఒకే చెప్పిందని అన్నారు.
'బీఎస్పీ – బీఆర్ఎస్‌కూటమి చర్చలపై నిన్న ఏర్పడిన సందిగ్ధానికి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జీ మాయావతి గారు కొద్దిసేపటి క్రితమే తెరదించారు. ప్రస్తుతం బీఆరెస్ పార్టీ దేశంలో ఏ కూటమిలో లేనందున, బీఎస్పీకి ఆ పార్టీతో పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో కలసి పనిచేయడానికి మాయవతి గారు అనుమతించారని బీఎస్పీ హైకమాండ్ తెలిపింది. త్వరలోనే పొత్తు విషయంలో తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి సమక్షంలో చర్చలు జరుగుతాయి. ఈ చర్చలకు బీఎస్పీ ఎంపీ, కేంద్ర సమన్వయకర్త శ్రీ రాంజీ గారు బెహన్జీ దూతగా హాజరు కానున్నారు.' అని ట్వీట్ చేశారు.కాగా, దేశ వ్యాప్తంగా తాము ఒంటరిగానే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తామని బీఎస్పీ అధినేత్రి మాయావతి శనివారం ఓ ట్వీట్ చేసారు. పూర్తి బలంతో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ క్రమంలో కూటమి, థర్డ్ ఫ్రంట్ అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ప్రత్యేకంగా యూపీలో ఒంటరిగానే పోటీ చేస్తుండటంతో.. ప్రత్యర్థి పార్టీలు తెగ ఆందోళన చెందుతున్నాయని ట్వీట్‌లో పేర్కొన్నారు.



## వేతన సవరణతో ఆర్టీసీ ఉద్యోగుల బాధ్యత మరింత పెరిగింది

### ఉద్యోగులకు టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ దిశానిర్దేశం

**హైదరాబాద్‌తెలంగాణ వీణ :** వేతన సవరణతో ఆర్టీసీ ఉద్యోగుల బాధ్యత మరింత పెరిగిందని టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను ప్రజల్లోకి తీసుకెళ్ళి , వారికి మెరుగైన నాణ్యమైన సేవలందించేలా సంస్థలోని ప్రతి ఉద్యోగ కృషి చేయాలని ఆయన కోరారు. 2017 వేతన సవరణలో భాగంగా 21 శాతం ఫిట్ మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్ బస్ భవన్ నుంచి క్షేత్రస్తాయి సిబ్బందితో సజ్జనార్ వర్చువల్ గా ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ.. 21 శాతం ఫిట్ నెస్ ప్రకటించడంపై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్టీసీ సిబ్బంది సంక్షేమానికి యాజమాన్యం పెద్ద పీట వేస్తోందని అన్నారు.



### 'రైతుబంధు'పై సీఎం రేవంత్ రెడ్డి

# గుడ్ న్యూస్

**హైదరాబాద్‌తెలంగాణ వీణ :** తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్తను వినిపించింది. రైతు బంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చడంతోపాటు ఆర్థిక సాయాన్ని కూడా పెంచనుంది. వర్షాకాలం నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. జూన్ లో రుతుపవనాలు వచ్చిన తర్వాత సాగు మొదలవుతుంది. ఆ సమయంలో వ్యవసాయనికి అవసరమైన పెట్టుబడిని అందజేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. కేవలం సాగు భూములకే ఈ సాయాన్ని అందజేస్తున్నారు. గత ప్రభుత్వ హయంలో కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు కూడా రైతు బంధు ఇచ్చినట్లు ప్రస్తుత ప్రభుత్వం గుర్తించింది. ఆర్థికంగా బలమైన వ్యక్తులకు కూడా రైతు బంధు ఇవ్వడంపై విమర్శలు వస్తుండటంతో అర్హులైనవారికి అందజేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. వచ్చే వర్షాకాలం నుంచి రైతుబంధు పథకం పేరు రైతు భరోసాగా మారుతోంది. పెట్టుబడి సాయాన్ని కూడా ఎకరాకు రూ.10వేల నుంచి రూ.15వేలకు పెంచుతున్నారు.

# కమలం గూటికి.. జలగం వెంకట్రావు

## - జోష్ మీద ఉన్న అభిమానులు - పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** జలగం వెంకటరావు బిజెపి పార్టీలో చేరడంతో ఆయన అభిమానులు జోష్ మీద ఉన్నారు. బిజెపి అగ్ర నేతల సమక్షంలో ఆదివారం జలగం వెంకటరావు కమలం గూటికి చేరడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా ఆయన రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉన్నట్లు కూడా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జలగం వెంకట్రావు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. గతంలో టిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో నుండి జలగం వెంకటరావు గెలుపొందిన సమయంలో కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పక తప్పదు. జలగం ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో భద్రాద్రి జిల్లా కేంద్రంలో



ప్రధానమైన సెంట్రల్ పార్క్ ఫుడ్ కోర్ట్ తదితర మంచినీటి స్కీములు తీసుకురావడం జరిగింది. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజీలు నిర్మాణంతో పాటుగా పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. అభివృద్ధి ప్రదాతగా ముద్ర వేసుకున్న జలగం వెంకటరావు తాజాగా బిజెపి పార్టీలోకి రావడంతో ఆయన అనుచరులు అభిమానులు ఖుషి ఖుషీగా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సైతం జలగం వెంకట్రావు పోటీ చేయనున్నట్లుగా గట్టిగా వాదన వినబడుతుంది. ఎందుకంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పట్టున్న వ్యక్తిగా జలగం వెంకట్రావు ఉండడంతో ఆయనకే బిజెపి అధిష్టానం పార్లమెంటు టికెట్ కేటాయించి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన అభిమానులు ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

# మహిళలు క్రియాశీల రాజకీయాల్లో రాణించేందుకు కృషి చేయాలి

## హై కోర్ట్ జడ్జి సూరేపల్లి నంద

### తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ/తార్నాక:** మహిళలు క్రియాశీల రాజకీయాల్లో రాణించేందుకు కృషి చేయాలని హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద పేర్కొన్నారు. తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జడ్జి సూరేపల్లి నందా మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో మహిళల కృషి ఎంతో ఉందన్నారు. కస్తూరిబా సరోజినీ నాయుడు లాంటి వారు స్వాతంత్రం కోసం పోరాడిన వారు అని గుర్తు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం చట్టాలు ఎన్నో ఉన్న అవి అమలు కావడం లేదన్నారు. అనంతరం తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ కేవలం మహిళా దినోత్సవం రోజు మాత్రమే మహిళలను గౌరవించడం కాదని ప్రతిరోజు మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మహిళల అభివృద్ధి దేశాభివృద్ధి అని కొనియాడారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అరుణృత్యం చేసి ఆకట్టుకున్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తార్నాక మహిళా సంఘం



అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి హరగోపాల్, డాక్టర్ మంజుల సుబ్బలక్ష్మి, డాక్టర్ సభ ఫాతిమా, తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి పి.రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ టి లక్ష్మీనారాయణ, పి శోభాకర్ రావు, డాక్టర్ సి.సుమన,ఎ. నిరంజన్ బాబు తో పాటు పలువురు పాల్గొన్నారు.



# గుర్తు తెలియని దుండగులు నాగ దేవత విగ్రహాలను తొలగించి కింద పడవేసిన సంఘటన

**తెలంగాణ వీణ/నాచారం:** గుర్తు తెలియని దుండగులు నాగ దేవత విగ్రహాలను తొలగించి కింద పడవేసిన సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. నాచారం పోలీసులు, ఆలయ నిర్వాహకుల కథనం ప్రకారం. నాచారం చౌరస్తా లో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం ప్రక్కన ఉన్న రెండు నాగదేవతల విగ్రహాలను ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తొలగించి కింద పడవేశారు. సోమవారం ఆలయానికి చేరుకున్న ప్రధాన అర్చకులు బొడ్డుపల్లి సురేష్ శర్మ విగ్రహాలు కింద పడి ఉన్న తీరును చూసి ఆందోళనకు గురయ్యాడు. ఆయన వెంటనే ఆలయ కమిటీ వారికి సమాచారం అందించి ఆ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నాచారం ఇన్స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి, మల్కాజీగిరి ఏసిపి చక్రపాణి సిబ్బందితో కలిసి ఆలయానికి చేరుకున్నారు.



అగంతకులు తొలగించిన విగ్రహాల పరిస్థితిని తెలుసుకొని కేసు నమోదు చేశారు. విగ్రహాలను తొలగించిన వారి ని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. విగ్రహాలను తొలగించిన విషయాన్ని తెలుసుకున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్ రావు,స్థానిక టిఆర్ఎస్ నాయకులు పోగుల రమణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్ గౌడ్, అధ్యక్షులు రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షులు బాలు నాయక్, ఆలయ ప్రధాన అర్చకులు బొడ్డుపల్లి సురేష్ శర్మ ఆలయానికి చేరుకొన్నారు. పడి ఉన్న నాగదేవతల విగ్రహాలను ఆలయంలోకి తీసుకువెళ్లి ధాన్య దివాసంలోకి పంపించారు. దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

### స్టాండింగ్ కమిటీ మెంబెర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు శుభాకాంశాలు వెల్లువ





**తెలంగాణ వీణ / ఉప్పల్** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కి డివిజన్ లో ని హై కోర్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంశాలు తెలిపారుఅనంతరం స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజల ఆశీర్వాదం తో కార్పొరేటర్ గా నాకు అవకాశం కల్పించిన డివిజన్ ప్రజలకు అనునిత్యం రుణపడి ఉంటానని తెలిపారు, డివిజన్ అభివృద్ధి కోసం మూడు సంవత్సరాల కాలం లో సుమారు 70 కోట్ల నిధులు వెచ్చించి డివిజన్ అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు, ఇపుడు బి ఆర్ ఎస్ పార్టీ , మేయర్ విజయ లక్ష్మి , ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి డివిజన్ ప్రజల ఆశీర్వాదం తో స్టాండింగ్ కమిటీ మెంబర్ గా అవకాశం లభించిందని డివిజన్ లోనీ పెద్ద చిన్న సమస్యలతో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు సర్కిల్ లోని సమస్యలను కూడా జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశాలలో ప్రస్తావించి పరిష్కరించే దిశ గా ప్రయత్నం చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమములో హై కోర్ట్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కె. కేశవ్ రావు, మధుసూదన్ రాజు , సభ్యులు అంజిరెడ్డి , సీత రామ్ ,యోగేంద్ర రెడ్డి, సద్గుణ , అరుణ , సరోజ , చంద్రిక ,జోష్నా ,పుష్పలత, ముగ్ధ,నవీన,లావణ్య ,మొదలగు వారు పాల్గొన్నారు,

# ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడుతాయి

## - కౌన్సిలర్ అనితా సుధాకర్ రెడ్డి



**తెలంగాణవీణ, కీసర :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీ ఎస్వీ నగర్ ప్రధాన రహదారిలో పాదాచారుల దాహార్తి తీర్చేందుకు శ్రీ సాయి మినీ గ్రాండ్ కన్వెన్షన్ నిర్వహకులు ఎనిశెట్టి చంద్రమౌళి గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు ఎనిశెట్టి చంద్రమౌళి గుప్తా ప్రతి ఏటా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కొత్త గోపాల్ రెడ్డి, పైళ్ల మల్లారెడ్డి, కోమిరెల్లి ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి సతీష్ రెడ్డి, సింగారం ఆంజనేయులు, కొమిరెల్లి వీరారెడ్డి, వల్లపురెడ్డి శ్రీధర్ రెడ్డి, రమణనాయక్, బద్రీనాథ్, నర్సింహా ముదిరాజ్, బాషాలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

## - చైర్మన్ కొకుట్ల చంద్రారెడ్డి



**తెలంగాణవీణ , కీసర :**నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పెర్కొన్నారు .ఆదివారం సిరి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని చైర్మన్ చంద్రారెడ్డి ప్రారంభించారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అన్నంరాజు శ్రీనివాస్, పెంటయ్య గౌడ్ లు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం కల్చరల్ ప్రోగ్రామ్స్



**తెలంగాణ వీణ / ఉప్పల్**

ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు తాండవ ఆర్ట్స్ మధుసూదన్ అగ్రి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. తాండవ నృత్యకారి, వినాయక కౌతం, మరకత మని మాయ, కొలువైతివరంగశాయి, బ్రహ్మాంజలి, శ్రీవిఘ్న రాజాం భజే, అష్టపది, రామాయణ శబ్దం, శివరంజని తిల్లాన, జయము జయము లలిత కళావణికి, కామాక్షి స్తుతి, మొదలైన అంశాలను నిహిత, అవని, సంకీర్తి, లాస్య, అద్వైత, జిజ్ఞాస, వెన్నెల, మహతి, ఆర్వీ, ప్రణవి, సిరిచందన మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

# ట్రస్మా మేడ్చెల్ జిల్లా కమిటీ నియామకం




**తెలంగాణ వీణ - కూకట్ పల్లి....**ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి పర్యవేక్షణలో ఆదివారం మేడ్చల్ జిల్లా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల నాగరాజు , ప్రధాన కార్యదర్శి గుంజడి అశోక్, కోశాధికారి కందునూరి పరశురామ్ గౌడ్ లు 2024-26 గాను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ ఎన్నికలలో ఎలక్షన్ ఆఫీసర్గా ట్రస్మా స్టేట్ చీఫ్ అడ్వైజర్ శ్రీ యాదగిరి శేఖర్ రావు , అబ్జర్వ్ గా కే ఇన్నా రెడ్డి వ్యవహరించారు. ఈ ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా సుమారు 268 మంది పాఠశాల కరస్పాండెంట్స్, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ,కోశాధికారులతో పాటుగా రాష్ట్ర సీనియర్ నాయకులు నల్లా భాస్కర్ రెడ్డి, భీష్మా రెడ్డి, రామకృష్ణ , సురభి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా కూకట్ పల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**తెలంగాణ వీణ - కూకట్ పల్లి...** ట్రస్మా కూకట్ పల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు సూచించిన ఎన్నికల నియమావళిని పాటిస్తూ సుమారు 60 మంది సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుని ప్రకటించారు. ట్రస్మా కూకట్ పల్లి మండల చైర్మన్ గా సురభి రవీందర్ రావు, సలహాదారు గుండడి అశోక్, అధ్యక్షుడు డొల్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి యద నరేందర్, కోశాధికారి చింతలగారి వెంకట్ స్వామి నియమితులయ్యారు. ట్రెస్మను మరింత బలోపేతం చేస్తామని నూతన కార్యవర్గం ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమను ఎన్నుకున్న సబ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**తెలంగాణ వీణ / ఉప్పల్** ఉప్పల్ భగయత్ లో స్వయంభుగా ఏర్పడిన కాలభైరవ స్వామి ఆలయంలో ప్రతి అమావాస్య, అష్టమి, సందర్భంగా ఏర్పాటు జరిగే పూజ కార్యక్రమంలో దూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి కాల భైరవ స్వామిని దర్శనం చేసుకొని మొక్కలు తీర్చుకొని వెళ్తారని ఆలయ కమిటీ సభ్యులు చెప్పారు,

ఆదివారం అమావాస్య సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకొని అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కార్యక్రమ నిర్వహకులు భక్త జనం బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యెర్రా కామేష్

### - ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ గా కొత్తగూడెం పట్టణానికి చెందిన న్యాయవాది యెర్రా కామేష్ ను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీతో బీఆర్ఎస్ పొత్తులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపునకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిదంగా గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ బలోపతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. బీఎస్పీ నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ టిఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న నామా నాగేశ్వరరావును గెలిపించి కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు ఇంచార్జ్ గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కామేష్ ను జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, నాగుల రవికుమార్, యర్రంశెట్టి రాజేశ్వరి, కేతిని కుమారి తదితరులు అభినందించారు.



## రంజాన్ తోఫా పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహ్మద్ అలీ, ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్** హౌసింగ్ బోర్డ్ కలర్స్ ఫంక్షన్ హాల్ లో ఉప్పల్ నియొజకవర్గ ముస్లిం మైనార్టీ ఇంచార్జ ఎం.కె బద్రుద్దీన్ అద్వర్యం లో ఎర్పాటు చేసిన రంజాన్ తొఫా నిరుపేద మిహిళలకు ఉచితముగా సరకుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాజీ మంత్రి మహ్మద్ అలీ ఎమ్మేల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని సరుకులను పంపిణి చేశారు, ఈ కార్యక్రమం లో ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గోన్నారు,



## అఖండ జ్యోతి రథయాత్రకు ఘన స్వాగతం, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్,** మహా పుణ్యక్షేత్రం శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా హైదరాబాద్ బర్కతపురలోని యాదగిరి భవన నుంచి యాదగిరిగుట్ట కు బయలుదేరిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి 30వ సంవత్సరం అఖండ జ్యోతి రథయాత్రకు మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఔషపూర్ గ్రామంలో మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికి స్వామి వారిని దర్శించుకుని మంగళహారతులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో బిక్షపతి గుప్త, ఏనుగు మచ్చేందర్ రెడ్డి, జిల్లాల రాజశేఖర్ రెడ్డి,భాను ప్రకాష్ యాదవ్, గుమ్మడి ప్రవీణ్, సుకేష్ గుత్తా,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## శిల్ప అవెన్యూ కాలనీలో చలివేంద్రం ప్రారంభించిన కార్పొరేటర్



**తెలంగాణ వీణ - కూకట్ పల్లి...**

కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు , ఆదివారం శిల్ప ఎవెన్యూ కాలనీలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలం సమీపించిన సందర్భంగా, ఎక్కడికక్కడ మానవతా దృక్పథంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని. అలాగే మనుషులతో పాటు ఎన్నో మూగజీవాలు మంచినీళ్ల కోసం అల్లాడిపోయే స్థితిలో ఉండడం జరుగుతుంది కాబట్టి, తమకు తోచిన విధంగా తమ ఇళ్ళ ఆవరణలో మంచినీళ్లు ఏర్పాటు చేస్తే పక్షులకు ఇతర మూగజీవులకు మేలు చేసిన వాళ్లమవుతామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, ఉదయ్, రాజేష్ ,గంగిరెడ్డి, వెంకట్, నారాయణరెడ్డి ,రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్వేత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణ వీణ / ఉప్పల్**

ఆస్ట్రేలియాలోని విక్టోరియాలోని బక్లీలో రోడ్డు పక్కన ఉన్న డబ్బాలో చైతన్య మాధగాని అలియాస్ శ్వేత అనే మహిళ హత్యకు గురైంది. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఏ ఎస్ రావు నగర్ లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. గతం లో అమెరికాలోని ఫ్లోరిడా లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా డివిజన్ కి చెందిన సాయి అనే యువకుడు దుండగుల దాడిలో మరణించడం జరిగింది. ఆ మృతదేహాన్ని ఇండియా కి వచ్చేలా బండారి లక్ష్మారెడ్డి కృషి చేశాడు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ రావు నగర్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, రేగల సతీష్ రెడ్డి, రహీం తదితరులు పాల్గొన్నారు,

## తల్లిదండ్రులారా మీ పిల్లల భవిష్యత్తు కి సమయం

### - జగద్గిరిగుట్ట సిఐ క్రాంతి కుమార్

**తెలంగాణ వీణ - కూకట్ పల్లి...** ఆల్విన్ కాలనీ లో ఎన్ వై కే కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ లో, జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది, ఆశా వర్కర్ లు, సమాజ సేవ చేస్తున్న మహిళలను సత్కరించి గౌరవించే కార్యక్రమంలో, ముఖ్య అతిథులుగా జగద్గిరిగుట్ట సిఐ (సర్కిల్ ఇన్స్పెక్టర్) క్రాంతి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ, సర్వీస్ చేసే మహిళల్ని గౌరవించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కుమార్ యాదవ్ ను అభినందిస్తున్నానన్నారు. అలాగే మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించాలని , చదువుకునే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని పిల్లలకి సమయం ఇచ్చి పిల్లల నడవడికను గమనించి, చెడు అలవాటును దరిచేరకుండా, సన్మార్గంలో నడిచే విధంగా క్రమశిక్షణ నేర్పుతు వారి భవిష్యత్తుకి పునాది వేయాలని అన్నారు. అలాగే అడ్వకేట్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళ సాధించలేనిదంటు ఏమీ ఉండదని మహిళా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. చట్టసభలలో 33% మహిళలకు అవకాశాన్ని కల్పించి మహిళల గౌరవాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరింత పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలమిత్ర స్కూల్ కరస్పాండెంట్ ప్రత్యూష, సెన్సార్ బోర్డు సభ్యురాలు స్రవంతి మహిళా నాయకురాల్లో ద్రాక్షాయిని, శ్యామల, స్రవంతి, జ్యోతి, అనూష, అనిత, మునిషా, సత్య మరియు జిహెచ్ఎంసి సిబ్బంది, ఆశ వర్కర్లు, కమలాకర్ రెడ్డి, ఆర్కే చారి, శ్రీకాంత్, అంజి తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ కీలక నిర్ణయం.. పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్

ఏపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన పెంచేందుకు ఇంటెల్ ఇండియా సహకారంతో ఏఐ ల్యాబ్స్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. విజయనగరం జిల్లా చీపురుపల్లి లోని ఉన్నత పాఠశాలలో తొలి ల్యాబ్ ను అందుబాటులోకి తెచ్చింది. ఏఐ ఫర్ యూత్ పేరుతో నాలుగు సెషన్లలో 8,9 తరగతుల విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. అనంతరం దీనిపై విద్యార్థుల చేత ప్రాజెక్టులు తయారు చేయిస్తారు.

# మీకు మరో 4 రోజులే గడువు

**6 గ్యారంటీలను అమలు చేయాల్సిందే**
**ఎల్లుండి కేబినెట్ లో వాటికి ఆమోదం తెలిపి నిధులు విడుదల చేయాల్సిందే**
**కేటీఆర్ కు కండకావరమెక్కి నా గురించి మాట్లాడుతున్నడు**
**పార్లమెంట్ రికార్డులు చూసుకో నేను వెళ్లానో లేదో తెలుస్తుంది**
**పార్లమెంట్ కు వెళ్లకుండా తాగి పండుకున్న చరిత్ర మీ అయ్యది**
**కొండగట్టు, ఎములాడ, ధర్మపురి ఆలయాలకిచ్చిన హామీలేమైనయ్**
**చీపురుతో బీఆర్ఎస్ ను ఊడ్చేసినా సిగ్గులేకుండా కదనభేరీ నిర్వహిస్తున్నారా?**
**ఆ సభ సాక్షిగా కేసీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పండి**
**బీజేపీ ఎంపీలను గెలిపిస్తేనే పంచాయతీలకు నిధులొస్తాయి**
**నేను బరాబర్ హిందుత్వం మాట్లాడతా**
**మీకు దమ్మంటే బాబర్, ఔరంగజేబు గురించి మాట్లాడండి**
**మీకోసం బీజేపీ పోరాడితే కాంగ్రెస్ కు ఓటేయడం న్యాయమా?**
**మల్యాల ప్రజాహిత యాత్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగిన బండి సంజయ్**





**కరీంనగర్:** "ఎల్లుండి రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీల అమలుకు ఆమోద ముద్ర వేయడంతోష్టాటు వాటి అమలుకు సరిపడ నిధులన్నీ విడుదల చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా 6 గ్యారంటీల అంశాన్ని ప్రస్తావిస్తూ%ొ%."మహాలక్ష్మీ పథకం కింద కోటిన్నర మంది మహిళలకు నెలకు 2 వేల 500 రూపాయల చొప్పున ఇవ్వాలి. రైతు భరోసా కింద ఎకరాకు 15 వేల చొప్పున 50 లక్షల మంది రైతులకు ఎంత ఖర్చవుతుందో ఆ మేరకు నిధులు విడుదల చేయాలి. రాష్ట్రంలో 15 లక్షల మంది వ్యవసాయ కూలీలకు ఎకరాకు 12 వేల రూపాయలిస్తామని,వరి పంటకు ఎకరాకు 500 చొప్పున బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. వాటికయ్యే ఖర్చును కూడా తక్షణమే విడుదల చేయాలి. ఇందిరమ్మ ఇండ్ల కింద ఇండ్లు లేని 25 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామన్నరు. ఆ నిధులను విడుదల చేయాలి. చేయూత పథకం కింద వృద్దులు, వికలాంగులు, వితంతవులకు ఒక్కొక్కరికి 4 వేల రూపాయల చొప్పున మంజూరు చేయాలి. యువ వికాసం కింద ఒక్కో విద్యార్థికి 5 లక్షల చొప్పున విద్యా భరోసా కార్డు ఇవ్వాలి. ఇవన్నీ కూడా మీరు ప్రకటించిన 6 గ్యారంటీల జాబితాలోనే ఉన్నాయి. వంద రోజుల్లో వీటిని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు ఇంటింటికీ తిరిగి హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో కూడా పెట్టారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి మీకు మరో 4,5 రోజులే టైముంది... మాట నిలబటెట్టుకుంటారో..... మాట తప్పి చరిత్ర హీనులుగా మిగులుతారా తేల్చుకోండి.."అని పేర్కొన్నారు.

కేటీఆర్ కు కండకావరంతో కన్నుమిన్నూ కానకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నేను పార్లమెంట్ కు వెళ్లలేదట. ప్రశ్నలు అడగలేదట. పైసా తేలేదేట. కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నడు%ొ% ఒక్కసారి లోక్ సభ రికార్డులు తెచ్చుకుని చూడు.. ఎన్ని నిధులు తెచ్చానో లెక్కలన్నీ ఉన్నయ్.. చదువుకో%ొ% మీ అయ్య లెక్క పార్లమెంట్ కు పోకుండా తాగి పండుకోలే%ొ% చారిత్రాత్మక తెలంగాణ బిల్లుపై చర్చ జరుగుతుంటే కూడా మీ అయ్య వెళ్లి ఓటేయకుండా తాగి పండుకున్నడు%ొ% సిగ్గు లేకుండా నా గురించి మాట్లాడుతున్నవా? నీకు దమ్మంటే పార్లమెంట్ బీఆర్ఎస్ సభ్యులు ఎన్నిసార్లు సభకు వెళ్లారో, నేను ఎన్నిసార్లు వెళ్లానో బయట పెట్టు"అంటూ సవాల్ విసిరారు%ొ% ఈనెల 12న కరీంనగర్ లో బీఆర్ఎస్ కదన భేరీ నిర్వహించడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు "ప్రజలంతా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఊడ్చిపారేసినా సిగ్గు లేకుండా కదన భేరీ నిర్వహిస్తున్నరు. ఆ సభలో కేసీఆర్ ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెబితే తప్ప మిమ్ముల్ని ఎవరూ నమ్మే పరిస్థితి లేదు"అని అన్నారు%ొ%ప్రజాహితయాత్రలో భాగంగా మల్యాల, కొడిమ్యాల మండల కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి పూలు చల్లి, టపాసులు పేల్చి, హారతి పట్టి బ్రహ్మరథం పట్టారు. అనంతరం వారితో కలిసి పాదయాత్ర చేసిన బండి సంజయ్ అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

## హిర ఫౌండేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ఇమామ్ లకు దుస్తులు పంపిణీ



**కరీంనగర్ మార్చి 10** మరో రెండు రోజుల్లో ప్రారంభమవుతున్న పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని హిర ఫౌండేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మస్జిద్లలో పనిచేస్తున్న ఇమామ్ లకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. నగరంలోని 18వ డివిజన్ షేఖాన్ నగర్ లోని రేకుర్తి మదర్సా అరేబియా హిఫ్జుల్ ఖురాన్ లో హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో పని చేస్తున్న ఇమామ్ లు, మత గురువులకు వారి కుటుంబ సభ్యులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొత్త బట్టలను అందించారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు గత 15 సంవత్సరాలుగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ముస్లింలను చేరదీసి హిర ఫౌండేషన్ కరీంనగర్ ద్వారా ఇస్లామిక్ ఆధ్యాత్మిక సేవలను నిరంతరాయంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. హిర ఫౌండేషన్ ద్వారా పవిత్ర రంజాన్ మాసంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉపవాస దీక్షల వెసులుబాటు కల్పించేందుకు బియ్యం వంట సామాగ్రి దుస్తులు సైతం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ అబ్దుల్ రజాఖ్ ఫైజి, హాఫిజ్ షేఖ్ అహ్మద్ హిష్జి, మౌలాన బిలాల్, హాఫిజ్ ఇమ్రాన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో ఓటుబ్యాంకు

**అమరావతి:** అమరావతి ఉద్యమాన్ని జగన్ ఉక్కుపాదంతో అణివేస్తున్నారు. ఆందోళన లను పట్టించుకోక పోవడం..లేదా వారికి వ్యతిరేకంగా ఇతర గ్రూపులను రెచ్చగొట్టడం..చంద్రబాబు తన కులం వారి కోసం అమరావతిని తయారు చేసారని ప్రచారం చేయడంలో సిఎం జగన్ విజయం సాధించారు. ఈ క్రమంలో విశాఖను రాజధానిగా చేసుకునే క్రమంలో అక్కడ భూ కార్యకలాపాలు ఎప్పుడో ఊపందుకున్నాయి. త్వరలోనే విశాఖకు రాజధాని అంటూ మరోమారు ప్రకటించారు. ఇక అక్కడే ప్రమాణం చేస్తానని , గెలిచివచ్చేది తానేనని జగన్ ప్రకటించారు. అమరావతి కేసు సుప్రీంలో ఉండగానే ఆయన తన విశాఖ రాజధాని కలను సాకారం చేసుకునే దిశగా వేగంగా పావులు కదిపినా సాకారం కాలేదు. అమరావతి భూముల విషయంలో రైతుల ఆందోళనలను పట్టించుకోక పోవడం కూడా అలవాటుగా చేసుకున్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇబ్బడి ముబ్బడిగా కంపెనీలు ఏర్పాటు చేసి, ప్రభుత్వం నుంచి మేళ్లు పొందిన వారి నుంచి వాటిలో 'పెట్టుబడులు' పెట్టించారని జగన్‌పై ఆరోపణలు ఉన్నాయి. కేసులు పడ్డాయి. జైలుకు కూడా వెళ్లారు.ఇక తాజాగా ఏపిలో అవినీతి నుంచి

ప్రజల దృష్టి మళ్లించడానికి కొన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న తీరు ఖాళీ ఖజానాకు నిదర్శనంగా మారింది. సంక్షేమం పేరిట అడ్డమైన పథకాలు అమలు చేస్తూ బలమైన ఓటు బ్యాంకు ఏర్పాటుకు ఆయన ఎత్తుగడ వేశారు. విచ్చలవిడిగా డబ్బుల పంపిణీ కార్యక్రమాలను సంక్షేమం పేరుతో అమలు చేయడం వల్ల రాష్ట్రం దివాళా దిశగా చేరింది. ఖజానా ఖాళీ అయ్యింది. అప్పులపాలు అవుతు న్నప్పటికీ ఎవరు కూడా ఎదరించడం లేదు. ఎదరించినా పట్టించుకోవడం లేదు. తమకు సహాయం చేయడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా, జగన్ అప్పులు చేసి మరీ ఇస్తున్నాడని ఆయనపై సానుభూతి వెల్లువెత్తేలా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులను జగన్ తీర్చబోరు. ప్రజలు కూడా తమకు ఏమి వస్తుందా అన్నదే చూస్తున్నారు తప్ప రాష్ట్రానికి కలిగే నష్టాన్ని గమనించడం లేదు. రేపటి గురించి ఎవరు కూడా పెద్దగా ఆలోచించడం లేదు. అభివృద్ధిని పూర్తిగా విస్మరించి సంక్షేమ మోడల్‌ను ఎంచుకోవడంలోనే జగన్ వ్యూహం దాగి ఉంది. సంక్షేమం మాటున పన్నుల భారం వేస్తున్న ప్పటికీ, ప్రజలకు తమపై భారం పడిందన్న విషయమే తెలియడం లేదు. అధికార పార్టీ నాయకులందరూ సంక్షేమ పథకాల గురించే మాట్లాడుతున్నారు గానీ అభివృద్ధి ఊసే ఎత్తడం లేదు.

## మహిళలకు రూ.2,500 అమలు
# ముహూర్తం ఖరారు..!!

**మహిళలకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్ చెప్పారు. మరో రెండు గ్యారంటీల అమలుకు నిర్ణయించారు. ఈ నెల 12న జరిగే కేబినెట్ సమావేశంలో అధికారికంగా ఆమోద ముద్ర వేయను న్నారు.మరో నాలుగు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుండటంతో..ఈ లోగానే పథకాలను ప్రారంభించాలని నిర్ణయించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం పథకం అమలుకు రేవంత్ డిసైడ్ అయ్యారు. రేపు ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభించనున్నారు.**



### మరో రెండు గ్యారంటీల అమలు

**హైదరాబాద్:** తెలంగాణలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను హామీగా ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగింటిని ప్రారంభించింది. మిగిలిన రెండు గ్యారెంటీలను అమలు చేయటానికి రంగం సిద్ధం చేసింది. రేపు (సోమవారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఇందిరమ్మ ఇల్లు' పథకాన్ని ప్రారంభించనున్నారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో దాదాపు లక్ష మంది స్వయం సహాయక బృందాల మహిళలతో నిర్వహించనున్న భారీ సదస్సులో.. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం పథకంపై సీఎం కీలక ప్రకటన చేయనున్నారు. ఇప్పటికే ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఎంత మంది లబ్దిదారులు ఉన్నారు..ఎంత మేర ఆర్థిక భారం పడుతుందనే అంశం పైన అంచనాకు వచ్చారు.

### మంత్రివర్గ భేటీలో నిర్ణయం

ఈ నెల 14 లేదా 15వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. దీంతో, ఈ నెల 12న తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో మహాలక్ష్మి పథకం కింద రూ 2500 చొప్పున అందించే భృతి అమలు పై నిర్ణయం ప్రకటించనున్నారు. అదే రోజు పరేడ్ గ్రౌండ్స్ సభలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించనున్నారు. లక్ష మంది స్వయం సహాయక బృందాల మహిళలతో ప్రభుత్వం నిర్వహించనున్న ఈ సదస్సులోనే.. మహిళలకు వడ్డీ లేని రుణాలిచ్చే అంశంపైనా సీఎం ప్రకటన చేయవచ్చని తెలుస్తోంది. దీనిపైనా క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు చికిత్స, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించింది.

### కీలక నిర్ణయాల దిశగా

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున అందించే పథకం అమలుపై సంబంధిత అధికారులు కసరత్తు వేగవంతం చేసారు. ఈ సారి మంత్రివర్గ సమావేశంలో ఎమ్మెల్సీల నియామకం పైన నిర్ణయం తీసుకోనున్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను తీసుకురానుంది. ఈ మేరకు పథకం అమలులో కొన్ని మార్పులు చేయాలని భావిస్తోంది. ధరణి పోర్టల్‌లో సమస్యలు, లే-అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్(ఎల్ఆర్ఎస్) తదితర అంశాలూ క్యాబినెట్ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. అయితే, లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు దక్కించుకోవటం పైనే రేవంత్ గురి పెట్టారు. దీంతో, ఎన్నికల ముందు జరిగే ఈ మంత్రివర్గ సమావేశంలో తీసుకొనే నిర్ణయాల పైన ఉత్కంఠ నెలకొంది.

## బస్సు డిపో ముందు ధర్నా చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్ సెంటర్ నాగేశ్వరరావు



**హైదరాబాద్:** ప్రతిరోజు ఉద్యోగుల బ్రీతింగ్ చెకింగ్ చేయగా మధిర ఆర్టీసీ లో 2009 నుంచి డ్రైవర్గా చేస్తున్న సంద్ర నాగేశ్వరరావు చాలా మంచి వ్యక్తి అని ఎటువంటి అలవాటు లేవని తోటి కార్మికులు చెబుతున్నారు. ఆర్టీసీ కొత్త పరికరంతో ఆదివారం బ్రీతింగ్ చెకింగ్ చేయగా 16 పాయింట్లు వచ్చిందని అతనిని డ్యూటీకి పంపించడం కుదరదని చెప్పగా ఆయన నాకు ఎటువంటి అలవాటు లేదని మీరు మధిర గవర్నమెంట్ హాస్పిటల్ బ్రిటిష్ రిపోర్టు కైనా సిద్ధమేని చెబుతున్న కార్మికుడు. కార్మికుడు మనోవేదన నేను చాలా మంచి వ్యక్తిని నాకున్న డ్రైవింగ్లో ఇన్ని సంవత్సరాలు ఆల్ కాల్స్ తీసుకున్న అలవాటు లేదని కేవలం ఒక్కపొడి లవంగాలు తప్ప ఇంకేమీ తీసుకున్న దాఖలు లేవని తప్పుడు సమాచారంతో నన్ను రిమూవ్ చేస్తే మనస్థాపానికి గురై ఇంటికి తిరిగి వెళ్లి మొఖం చూపించలేనని నేను ఆత్మహత్య చేసుకున్న దానికి ఆర్టీసీ యాజమాన్యం బాధ్యత వహించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అందుబాటులో లేని డిపో మేనేజర్, ఎస్పై దామోదర్ కేవలం టెలిఫోన్ ద్వారా స్పందించి మేము ఏమీ చేయలేమని, పై అయాధాటికి సమస్య తీసుకెళ్లవచ్చని సమాచారం.గత వారం రోజుల క్రితం మరొక ఆర్టీసీ డ్రైవర్ 825679 స్టాఫ్ నెంబర్కు ఇదే సమస్య రాగా ఆ డ్రైవర్ 369 పాయింట్లు రాగా మరల దగ్గరలోని ఎరుపాలెం వెళ్లి చెకింగ్ చేసుకోగా 0 బిచ్చిందని అది వచ్చి ఇక్కడ చెప్పిన మాకు సంబంధం లేదని అతని డ్యూటీలకి రానికుండా చేయడం ఆ కుటుంబాలు రోడ్డు మీద పడడం ఆర్టీసీలో తరచూ జరుగుతుంది. ఈ సమస్యను ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యలు తలెత్తకుండా చేయాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అటిసి కార్మి కులకు ప్రతి సంవత్సరం ఇవ్వవలసిన యూనిఫాంలో కూడా ఇవ్వడం లేదని వారి సొంత డబ్బులతో యూనిఫాంలో కుట్టించుకునే దుస్థితి ఆర్టిసి ఉద్యోగులపై మోపిందని ఆర్టీసీ ఉద్యోగులను యాజమాన్యం తరచూ ఏదో ఒక సమస్యతో నిత్యం వేధిస్తుందని ు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

# మమ్మేలు మల్లన్న చల్లంగా సూడంగా...

**మా నీలం మధన్న జాతరకు రావంగా... జై మల్లన్న, జయహో మదన్న.. సాదుల్ నగర్ జాతరలో మార్మోగిన నినాదాలు.. నీలం మధుకు అపూర్వ స్వాగతం పలికిన వందలాది మంది యువకులు**



**పటాన్ చేరు** కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఎక్కడికి వెళ్లినా ప్రధానంగా యువత అపూర్వ స్వాగతం పలుకుతుంది. నర్సాపూర్ నియోజక వర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా యువకులు వందలాదిగా తరలి వచ్చి ఘన స్వాగతం పలుకుతున్నారు. హత్నూర మండలంలోని సాదుల్ నగర్ గ్రామములో మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు నీలం మధు పార్టీ నాయకులు, సన్నిహితులతో కలసి వెళ్ళారు. గ్రామానికి చెందిన పెద్దలు, ఆలయ నిర్వాహకులు, యువకులు మధు కు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా మల్లన్న స్వామికి భక్తి శ్రద్ధలతో బజనలు చేస్తూ నీలం మదన్న జయహో అంటూ యువకులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సంధర్భంగా మధు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మధును సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో హత్నూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేష్,గ్రామ అధ్యక్షులు బిక్షపతి, తలరి ప్రసాద్,యాదగిరి, సంతోష్ గౌడ్,మల్లేశం,నరేందర్,ప్రసాద్,మహేష్, రాజు, గ్రామ పెద్దలు, ప్రజలు,కార్యకర్తలు, ఎన్,ఎం,ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఆఫ్ జిపి సీజన్ 8 క్రికెట్ టోర్నమెంట్



**కరీంనగర్:** గిద్ద పెరుమాల స్వామి టెంపుల్ గ్రౌండ్ లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు బహుమతి ప్రధానం చేస్తున్న పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ టీం జిపి విన్నర్ కప్ రన్నర్ కప్ అనిల్ నాయక్ టీం ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ ఈ యూనిటీ ద్వారా మంచి స్నేహ సంబంధాలు పెంచుకో క్రీడా స్ఫూర్తితో ముందుకు పోవాలని క్రీడాకారులు అందరికీ అభినందనలు తెలియ జేయడం జరిగింది క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు సన్నీ శివ రాజ్ ఈ కార్యక్ర మంలో బండారి మారుతి ఇమ్రాన్ దేవేందర్ హరీష్ శనవాస్ అరుణ్ కుమార్

# ఘనంగా గురు రవిదాస్ మహారాజ్ జయంతి వేడుకలు

**కరీంనగర్:** శ్రీ శ్రీ శ్రీ సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 647 జయంతి ఉత్స వాలు ఆదివారం కరీంనగర్ పట్టణం లోని సమగర సంఘం భవనం లో ఘనంగా నిర్వహించారు.జయంతి వేడుకల సందర్భంగా, అన్నదాన కార్యక్రమం జరిగింది. పట్ట ణ సమగర సంగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం లొ పట్టణ అధ్యక్షులు అలిసేరి శ్యామ్, కార్యదర్శి దొంతుల శ్రీనివాస్, నవీన్, సురేష్, అశోక్, ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిథులుగా దేవరకొండఅజయ్,చంద్రగిరి వీర్రాజు,కానుకుర్తీ కిషన్, పాల్గొన్నారు

# పేద ప్రజలకు సేవలు అందించటమే నా ఉద్దేశం అని తెలిపిన డాక్టర్ దివ్య సరోజ




**తెలంగాణ వీణ ఏలూరు రూరల్ మార్చ్ 10:** లైన్స్ ఇంటర్నేషనల్ ఏలూరు స్మార్ట్ ప్రొఫెషనల్స్ లైన్స్ క్లబ్.చేబ్రోలు లైన్స్ క్లబ్ మరియు దాట్ల గంగాధర రాజు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపురం లైన్స్ క్లబ్ ఆడిటోరియంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు సేవలు అందించిన డాక్టర్.దాట్ల దివ్య సరోజ (లక్ష్మీ సురక్ష క్లినిక్ ఏలూరు)డాక్టర్ సాజియా సుల్తాన(జనని మెటర్నిటీ హాస్పిటల్ ఏలూరు) డాక్టర్ ఎం సింహాచలం (లిటిల్ హాట్ హాస్పిటల్ ఏలూరు)డాక్టర్ శివరామిరెడ్డి (విమ్స్ హాస్పిటల్ నల్లజర్ల)డాక్టర్ పి సతీష్ కుమార్ రాజు (మహావీర్ హాస్పిటల్ పత్తేపురం) డాక్టర్లు ఈ ఉచిత మెగా శిబిరంలో పాల్గొని సేవలందించినందుకు లైన్స్ క్లబ్ అధ్యక్షులు జె.యస్ సత్యనారాయణ రాజు , కార్యదర్శి సింహాచలం , కోశాధికారి షేక్ షఫీ ఉల్లా ధన్యవాదాలు తెలియజేశారు.

# సావిత్రి బాయి పులే సేవలు ఆదర్శం

**తెలంగాణ వీణ,ఏపీ బ్యూరో :మార్చి 10:**చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి ని జిల్లా పరిషత్ కార్యాలయం లొ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా %గ్లా% ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్ పాల్గొన్నారు. సావిత్రి బాయి పూలే పెళ్లి అయినప్పుడు ఈమెకు చదువు రాదు. పెళ్ళైన తరువాత చదువుకొని భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా అవతరించింది. ఆరోజుల్లో హిందూ మత మూఢ విశ్వాసాల ప్రకారం శూద్రులకు మరియు మహిళలకు చాలాచదువుల తల్లి సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి ని జిల్లా పరిషత్ కార్యాలయం లొ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా %గ్లా% ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్ పాల్గొన్నారు సావిత్రి బాయి పూలే పెళ్లి అయినప్పుడు ఈమెకు చదువు రాదు. పెళ్ళైన తరువాత చదువుకొని భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా అవతరించింది. మూఢ విశ్వాసాల ప్రకారం శూద్రులకు మరియు మహిళలకు చాలా చదువుకునే అవకాశం లేదు. 1848లో ఫాతిమా షేక్ అనే సహచరితో కలిసి మొట్టమొదట బాలికలకు పాఠశాల ప్రారంబించారు. చదువు జీవితంలో ఎదగడానికి ఉపయోగపడుతుందని అందరూ చదువుకోవాలని మూఢవిశ్వాసాలపై ఎంతో పోరాటం చేశారు. తను జీవితాన్ని త్యాగం చేసి ప్రజలు ముఖ్యంగా మహిళల అభ్యున్నతి కోసం కృషి చేశారు. 193 సంవత్సరాల క్రితం పుట్టిన సావిత్రి భాయి పూలే ఒక సంఘ సంస్కర్త గా అవతరించింది మహిళలు ఇంగ్లీష్ చదువుకోని పురుషులతో సమానంగా బ్రతికె వాక్కు సాదించాలని పెద్ద పోరాటం చేశారు. ఆ చదువుల తల్లిని ఆదర్శంగా తీసుకుని నేటి తల్లులు అందరూ ఇంగ్లీష్ భాష నేర్చుకొని తమ జీవితాలను మరియు తమ పిల్లల జీవితాలను తీర్చిదిద్దుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని %గ్లా% ఛైర్పర్సన్ పద్మశ్రీ ప్రసాద్ అన్నారు

ఈ కార్యక్రమం లొ %ంతీఎజూ దీజ జవశ్రీశ్రీ% అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, వైస్సార్సీపీపీ నాయకులు పామర్తి అచ్యుత్ గౌడ్, లాక్కొజు గోపి, తదితరులు ఉద్యోగులు పాల్గొన్నారు. చదువుకునే అవకాశం లేదు. 1848లో ఫాతిమా షేక్ అనే సహచరితో కలిసి మొట్టమొదట బాలికలకు పాఠశాల ప్రారంబించారు. చదువు జీవితంలో ఎదగడానికి ఉపయోగపడుతుందని అందరూ చదువుకోవాలని మతమూడులపై ఎంతో పోరాటం చేశారు. తను జీవితాన్ని త్యాగం చేసి ప్రజలు ముఖ్యంగా మహిళల అభ్యున్నతి కోసం కృషి చేశారు. 193 సంవత్సరాల క్రితం పుట్టిన సావిత్రి భాయి పూలే ఒక సంఘ సంస్కర్త గా అవతరించింది మహిళలు ఇంగ్లీష్



చదువుకోని పురుషులతో సమానంగా బ్రతికె వాక్కు సాదించాలని పెద్ద పోరాటం చేశారు. ఆ చదువుల తల్లిని ఆదర్శంగా తీసుకుని నేటి తల్లులు అందరూ ఇంగ్లీష్ భాష నేర్చుకొని తమ జీవితాలను మరియు తమ పిల్లల జీవితాలను తీర్చిదిద్దుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. %గ్లా% ఛైర్పర్సన్ పద్మశ్రీ ప్రసాద్ అన్నారు

ఈ కార్యక్రమం లొ %ంతీఎజూ దీజ జవశ్రీశ్రీ% అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, వైస్సార్సీపీపీ నాయకులు పామర్తి అచ్యుత్ గౌడ్, లాక్కొజు గోపి, తదితరులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సంఘాలు సభ్యుల సంక్షేమమే పరమావధిగా పనిచేయాలి

**ప్రాథమిక సభ్యుల సంక్షేమాన్ని విస్మరించే సంఘం ఏది కూడా దీర్ఘకాలంలో మనుగడ సాగించలేదు**
**నాగరాజు క్యాన్సర్ చికిత్స కోసం ఇప్పటికే ఏఐజి, కిమ్స్ ఆసుపత్రులలో 24 లక్షలకు పైగా ఖర్చు**
**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, లోక సభ సభ్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి నాగరాజు కుటుంబ పరిస్థితిని తీసుకెళ్తా**
**తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ,**

**ఎల్లారెడ్డిపేట మార్చి 10 :** సంఘాలు సభ్యుల సంక్షేమమే పరమావధిగా పనిచేయాలని, ప్రాథమిక సభ్యుల సంక్షేమాన్ని విస్మరించే సంఘం ఏది కూడా దీర్ఘకాలంలో మనుగడ సాగించలేదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ అన్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో క్యాన్సర్ తో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్ట్ చేపూరి నాగరాజును అతని కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ , సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కాంభోజ ముత్యం, కోశాధికారి గంగు సతీష్, ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి మాజిద్,



యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జానంపేట మారుతి స్వామితో కలిసి పరామర్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన నాగరాజు క్యాన్సర్ చికిత్స కోసం ఇప్పటికే ఏఐజి, కిమ్స్ ఆసుపత్రులలో 24 లక్షలకు పైగా ఖర్చు చేయాల్సి వచ్చిందని తెలిపారు. సొంత ఇల్లు కానీ, ఆర్థిక వనరులు కానీ లేని నాగరాజు కుటుంబానికి క్యాన్సర్ చికిత్స భారంగా పరిణమించిందన్నారు.

అటు ప్రెస్ అకాడమీ తరఫున, ప్రభుత్వం తరఫున నాగరాజు తదుపరి వైద్య పరీక్షల కోసం ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, లోక సభ సభ్యుడు బండి సంజయ్ కుమార్‌దృష్టికి నాగరాజు కుటుంబ పరిస్థితిని తీసుకువెళ్లి వారికి తగు ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామన్నారు. తెలంగాణలోని నిరుపేద జర్నలిస్టుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వారికి మెరుగైన వైద్యం అందే విధంగా ఆరోగ్య బీమా పాలసీ రూపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇందుకోసం జర్నలిస్టు సంఘాలు ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లాల విభజన అనంతరం జర్నలిస్టు సంఘాలు నిస్తేజంగా మారిపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తమ సంఘాల్లోని ప్రాథమిక సభ్యులను ఆదుకోవాల్సిన బాధ్యత జిల్లా శాఖల కార్యవర్గంపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు బండారి బాల్ రెడ్డి, జిల్లా ఇ సి మెంబర్ కట్టెల బాబు, కోశాధికారి కందుకూరి రవి, ప్రతినిధులు కోండ్లేపు జగదీశ్ , శ్రీ రామోజీ దేవరాజు ,చంద్రమోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేపూరి రాజేశం తదితరులు పాల్గొన్నారు,

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ అధ్యక్షతలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నాకు మా గౌడ సంఘం తో పాటు పద్మశాలి సంఘం ఆడపడుచులు అంటే కూడా చాలా గౌరవం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడపడుచులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ బస్సులో ఉచిత ప్రయాణాలు కూడా మహిళలకు అందించడం జరిగిందని ఇకముందు కూడా మహిళ కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడతామని తెలిపారు. చేనేత కార్మికుల ఐక్యత కోసం నేనెప్పుడూ ముందుంటానని మీకు ఎలాంటి సమస్య వచ్చిన నా దగ్గరికి రావచ్చని ఆయన అన్నారు. పద్మశాలి సంఘానికి గతంలో ఎంపీగా ఉన్నప్పుడు తాను ఎంతో కృషి చేశానని ఇకముందు కూడా మంత్రిగా నా బాధ్యతలను నిర్వహిస్తూ పద్మశాలి సంఘాలకు తన వంతు సహాయ





సహకారాలు ఎప్పుడూ ఉంటాయని చెప్పారు. మహిళా దినోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా తెలంగాణ చేనేత కార్మికుల సమస్య పట్ల చిత్తశుద్ధితో ఉన్నారని మీ సమస్యలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అంతరం మంత్రి మహిళలను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక కార్యనిర్వాహణాధికారి కోటిపల్లి సదానందం కోశాధికారి చిలువేరు గణేష్, రాష్ట్ర కార్య దర్శి శ్రీనివాస్, జడల చిరంజీవి, భాస్కర్, రావిరాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు మంచి కట్ల కోటేశ్వర్ మహిళ నాయకురాలు గుడా లావణ్య, చిందం సునీత, పోచం సునీత, కార్పోరేటర్ చొప్పరి జయశ్రీ, అందే జ్యోతి, కృష్ణవేణి, బుర్ర మల్లేశం, స్వర్గం మల్లేశం, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటనకు వెళ్లిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్

**వచ్చే వరకు పార్టీ బాధ్యతలను నగర కమిటీకి అప్పగింత**
**పవిత్ర రంజాన్ మాసంలో పలు ఏర్పాట్లు చేయాలని సూచన**

**కరీంనగర్, మార్చి 10:-**
ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అమెరికా పర్యటనకు వెళ్లారు.గులాం అహ్మద్ పెద్ద కూతురు వృత్తి రీత్యా డాక్టర్ గా,అల్లుడు ఇంజనీర్ గా అమెరికా లోని చికాగో లో సిరపడ్డారు. తన మనవరాళ్లను చూడటానికి, వారి పిలుపు మేరకు సతీ సమేతంగా అమెరికా వెళ్లారు. తాను విదేశీ పర్యటనకు వెళు తున్న సందర్భంగా పార్టీ బాధ్యతలను నిర్వర్తించడానికి మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ తో పాటు నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, అతిఫ్ ఆతిన, ఖమరుద్దీన్, ఖాజా, కోశాధికారి ఇబ్రహీం అడ్వకేట్ కు బాధ్యతలను అప్పగించారు. ఎంఐఎం కార్యాలయం దారుస్సలామ్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, అమెరికా పర్యటనకు సంబంధించిన అంశాన్ని వీరి ముందు ప్రస్తావించి, బాధ్యతలు అప్పగించినట్లు గులాం అహ్మద్ తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసంలో గులాం అహ్మద్ హుస్సేన్ ద్వారా ద్వారా నగరంలోని 75 మస్జిద్ లలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా వేసవికాలం దృష్ట్యా 20 లీటర్ల కూల్ క్యాన్లు 8వాటర్ ప్లాంట్ ల ద్వారా, సుమారు 600 క్యాన్ల త్రాగునీరు




అందించడం తో పాటు, ఎంఐఎం పార్టీ పక్షాన జిల్లా జైలులో రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు పాటించే ఖైదీలకు ఇఫ్తార్ ఫ్రూట్స్ రోజూ వారిగా నెల రోజులు అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత 20 సంవత్సరాలుగా గులాం అహ్మద్ స్వంత ఖర్చులతో ప్రతి ఏడాది మాదిరిగా ఈసారి కూడా ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ పండుగ రోజు జైలు లోని సుమారు 450 ఖైదీలకు కుల మతాలకు అతీతంగా చికెన్ బిర్యానీ, షీర్ ఖుర్మా సెమియా పాయసం, జానిమాజ్, తస్బీహ్, టోపీలు, ఖురాన్ మజీద్, సూరే యాసిన్ అందించే ఏర్పాట్లు చేయాలని సూచనలు చేశారు.

# శివతత్త్వం: నిత్యం.. సత్యం.. అనంతం

**పరమశివుడు అర్ధనారీశ్వరుడు. ఆదిభిక్షువు. భక్త వత్సలుడు. బోళాశంకరుడు. నిర్వికారుడు, నిరాకారుడు, నిరాడంబరుడు. ఇన్ని వేదాంత లక్షణాలున్న ఈశ్వరుడు ఏ శివక్షేత్రంలో చూసినా లింగాకారంలోనే కనపడతాడు కాని శరీరాకృతిలో దర్శనమివ్వడు. అదెలాగంటే ఒక వృత్తం తన ఆకారంలో చాలా గొప్పది. అది అనంతమైన మోతాదులో పెరుగుతూ వెళ్లినా దాని కేంద్రం ఒక్కటే. పరిపూర్ణ తత్త్వమనేది ఒక గోళానికి చెందింది. పరిపూర్ణమైన దానిలోని భాగాలన్నీ పరిపూర్ణాలే అని తెలుసుకోగలగడమే ఆధ్యాత్మిక సాధన! అందుకే పౌరాణికవేత్తలు సృష్టి యావత్తూ శివలింగమేనంటారు. అన్ని స్పందనలూ, చేతనలూ ఈశ్వరుడిలోనే, ఈశ్వరుడి వల్లనే అంటారు! అందుకే అటు అనంతం ఇటు అనంతం,ౖపైన అనంతం, కింద అనంతం చుట్టూ తిరిగి చూస్తే సర్వం లింగాకారమే... అదే శివతత్త్వం.**

మహేశ్వరుని వంటి నిరాడంబరుడు మనకెక్కడా దర్శనమివ్వడు. గజచర్మం కట్టుకుంటాడు. చేతిలో కపాలం పట్టుకుని బిచ్చమెత్తుకుంటాడు. కాష్టాలవాడలో కాపురముంటాడు. విషపు నాగులను మెడనిండా మాలలుగా ధరిస్తాడు. రుద్రాక్షపూసల్ని వంటినిండా అలంకరించుకుంటాడు. ఆయన సిగలో చంద్రుడున్నాడని గొప్పలు పోదామంటే అదీ కుదరదు. ఆ శిరస్సున ఉండే చంద్రుడు వెన్నెల సోనలు కురిపించే నిండు చందురుడేమీ కాదు. సన్నని చంద్రరేఖ. పోనీ, సరైన వాహనమైనా ఉందా అంటే లేదు. ముసలి ఎద్దునెక్కి ఊరేగుతాడు. ఆయనని సేవించే పరిజనం ఏమైనా పెద్దవాళ్లా అంటే ప్రమద గణాలు, భూతగణాలే. అయితేనేం, వారితోనే ఆయన జగత్ ప్రసిద్ధుడయ్యాడు.


### మహా విరాగి

ఎంత పేదవారయినా సరే, పెళ్లికి పట్టుబట్టలు కట్టుకుంటారు, వంటికి చందనాలు అద్దుకుంటారు. సుగంధ పరిమళాలతో కూడిన పూదండలను అలంకరించుకుంటారు. వేగంగా సంచరించే పక్షినో, జంతువునో వాహనంగా చేసుకుంటారు. పెళ్లికి అందరూ రాగలిగేందుకు అనువైన ముహూర్తాన్ని చూసి పగలు లేదా సాయంత్రం పెళ్లి పెట్టుకుంటారు. కానీ, పరమ విరాగి అయిన శివుడేమో పెళ్లికి కూడా గజచర్మమే కట్టుకు తిరుగుతాడు. ముసలి ఎద్దునెక్కి వూరేగుతాడు. ఏ వాసనా లేని తుమ్మిపూలు చాలంటాడు. బూడిద పూసుకు తిరుగుతాడు. ఒక విందూ లేదూ, వినోదమూ లేదు. తన భక్తులు తనకు నవకాయ పిండివంటలు వండి నివేదించనక్కరలేదు. కటిక ఉపవాసముంటే చాలంటాడు. తనకోసం ఒక పూట మేలుకుని ఉంటే మంచిదంటాడు.

### ప్రతి చర్యలోనూ అంతులేనంతటి అంతరార్థం

శివుణ్ణి దిగంబరుడంటారు. దిగంబరుడంటే దిక్కులే వస్త్రాలుగా కలిగినవాడని అర్థం. అందుకే ఆయన సర్వాంతర్యామి అయ్యాడు. లోకంలో ప్రతివారు కీడును పోగొట్టుకోవడానికి, సంపదలు పొందడానికి మంగళకర ద్రవ్యాలైన సుగంధ చందనాదులను ధరిస్తారు. ఇవి మళ్లీ కోరికలు పుట్టిస్తాయి. కోరికలు లేనివాడయిన శివునికి వీటితో పనిలేదు. అందుకే అన్నింటికీ దూరంగా ఉంటాడు. భాగ్యవంతుడు కాకున్నా కోరిన వారికి సకల సంపదలను ప్రసాదిస్తాడు. సంచరించేది శ్మశానంలోనే అయినా, లోకాన్నిటినీ శాసించ గలడు. తనకే సంపదలూ లేకపోతేనేం, ఆయన అనుగ్రహమే గొప్ప సంపద. అంటే మనకు ఏమీ లేకపోయినా, అవతలి వారికి ఇవ్వాలన్న మనసు ఉంటే చాలనీ, పైపై ఆడంబరాలు లేకున్నా, గొప్ప కార్యాలు సాధించడానికి అదేమీ అడ్డం కాదన్నది ఆయన





రూపంలోని, చర్యలలోని అంతరార్థంగా భావించాలి.

### అర్ధనారీశ్వరత్వం

శివుడెలా ఉంటాడో, ఆయన భార్య పార్వతి అందుకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. ఆయన గజచర్మమే చుట్టుకున్నా, ఆవిడ మాత్రం పట్టుబట్టలు కట్టుకుంటుంది. ఒంటినిండా నగలు ధరిస్తుంది. శరీరానికి చందనం అద్దుకుంటుంది. సింహాన్ని వాహనంగా చేసుకుని నవరత్న ఖచిత సింహాసనంపై ఆసీనురాలవుతుంది. తనకు లేవు కదా అని ఆయన తన దేవేరి అయిన పార్వతిని పట్టుబట్టలు కట్టుకోవద్దనలేదు. ఆభరణాలు ధరించవద్దని కానీ, అలంకారాలు చేసుకోవద్దని కానీ శాసించలేదు. ఆమెను ఆమెగా ప్రేమించాడు. తన శరీరంలో సగభాగాన్ని ఆమెకు ఇచ్చేశాడు.

శివతత్త్వాన్ని అలవాటు చేసుకోవడమంటే నిరాడంబర జీవితాన్ని ఎంచుకోవడమేనని వేదాంతులు, పండితులు చెబుతారు. ఎందుకంటే అది అనుభవంలోకి వస్తే తప్ప అర్థం కాదు. శివుడంటే ఒక వ్యక్తా? అతనికి ఒక ఆకారం ఉన్నదా? ఎక్కడో ఫలానా ప్రదేశంలో కూర్చుని ఉన్నవాడా? కాదు. సమస్త విశ్వమూ శివుడే. దేనిలో నుంచి అంతా వచ్చిందో, దేనిలో అంతా జీవిస్తున్నదో, తిరిగి దేనిలోనికి అంతా లయమైపోతున్నదో అదే శివతత్త్వం. దీని నుంచి బయటకు వెళ్లడానికి వీలుకాదు. ఎందుకంటే సృష్టి అంతా శివుడే. ఆయన విశ్వరూపుడు. అదే సమయంలో ఆయన రూపం లేనివాడు, నిరాకారుడు. ఒకవైపు రుద్రమూర్తి. మరోవైపు బోళాశంకరుడు. సుందరేశుడు ఆయన. సౌందర్యానికి అధిపతీ ఆయనే.అదే సమయంలో భయంకరమైన అఘోర రూపం కూడా ఆయనదే. ఆనంద తాండవంలో చైతన్య శీలతనూ, ధ్యానంలోని స్థిరత్వాన్నీ, చీకటినీ, వెలుగు నూ, అమా యకత్వాన్నీ, తార్కికబుద్ధినీ, దయాగుణాన్నీ.. అన్నింటినీ కలగలిపి ఒక్కటిగా పంచేదే శివతత్త్వం. ఇది ఒక లీల. విశ్వచైతన్యపు ప్రదర్శన. ఎలాగైతే నాట్యమూ, నాట్యకారుడూ విడివిడిగా ఉండ లేరో.. అలాగే సృష్టి, సృష్టికర్త వేర్వేరు విషయాలు కావు. ఈ సత్యమే నటరాజ స్వరూపంలో కనిపిస్తుంది. ఈ రూపంలో పంచభూతాలు గోచరిస్తాయి. నటరాజు స్వయంగా చైతన్య స్వరూపం. ఆయన ఆనం ద నర్తనమే ఈ విశ్వం. ఆ సత్యమే శివతత్త్వం. ఆ ఆనందాన్ని అనుభవించగలిగే పర్వదినమే మహా శివరాత్రి. భక్తులు ఉపవాస జాగరణలు చేసేది ఆ అలౌకిక ఆనందాన్ని ఆస్వాదిం చేందుకే!

### మృత్యుంజయం

అత్యంత పవిత్రమైన మంత్రాలలో శివుని మృత్యుంజయ మంత్రం ఒకటి. మృత్యుంజయ అంటే చావుపై గెలుపు. ఆత్మకు చావు లేదు. అది ఒక శరీరం నుంచి మరొక శరీరానికి ప్రయాణిస్తుంది. మృత్యుంజయత్వం అంటే ఈ అశాశ్వతమైన జీవనంపై గెలిచి, మనసు శాశ్వతత్వానికి చేరుకోవడం. నేను శాశ్వతం, ఎన్నటికీ మార్పు చెందనిదేదో అది నాలో ఉన్నదని మనసు గ్రహిస్తుంది. అప్పుడు భయం ఉండదు. భయం అనేది మృత్యువుకు గల సంకేతాలలో ఒకటి. భయాన్ని జయించినపుడు ఈ అశాశ్వతమైన విషయాలను గుర్తుంచుకోవడం మానేసి, ఎన్నటికీ నాశనం కాని దానికోసం కదులుతాం. మనం ఈ రెండింటి కలయికగా ఉన్నాం. ఆత్మ... నాశనం లేనిది. శరీరం నశించిపోయేది. చాలాసార్లు మన మనసు శరీరానికి అంటిపెట్టుకుని తాను చనిపోతున్నానని భావిస్తూ ఉంటుంది. మనసును ఈ పరిమితమైన గుర్తింపు నుంచి అపరిమితమైన విశ్వవ్యాప్తమైన గుర్తింపు దిశగా మృత్యుంజయ మంత్రం తీసుకెళ్తుంది. ఈ మంత్రంలో ఒక ప్రార్థన ఉంది. ఆకాశమే కేశాలుగా గల అమిత బలవంతుడైన శివుడు మనల్ని బలవంతునిగా చేయుగాక. ఏ బంధాలూ లేని ఆ పరమ శివుడు మనల్ని అన్ని బంధాల నుంచి విముక్తుణ్ని చేయుగాక అని అంతరార్థం.

### మారేడుతో ఎందుకు పూజిస్తారు?

మహాశివుడికి మారేడు దళాలంటే మహా ఇష్టం. అందుకే మారేడును 'శివేష్ట' అని అంటారు. మారేడు ను బిల్వం అని కూడా అంటారు. బిల్వం అంటే శ్రీఫలం. అంటే లక్ష్మీదేవికి ఇష్టమైన ఫలాలను ఇచ్చేదనీ, సిరిని తెచ్చే ఫలం కలది అని అర్థం. మారేడు మంగళకరమైనది. మారేడు పత్రాలు త్రిశిఖలా ఉంటాయి. మూడు ఆకులతో ఉన్నందున త్రిశూలానికి సంకేతంగా భావిస్తారు. బిల్వపత్రాలతో పూజించడం వెనుక శాస్త్రీయత దాగి ఉంది. గాలిని, నీటిని శుభ్రపరచడంలో మారేడు ఆకులను మించినవి లేవు. ఈ చెట్టు గాలి శరీరానికి సోకినా, ఈ గాలిని పీల్చినా జబ్బులు రావు. బాహ్య, అంతర కణాలను శుద్ధి చేసి, శరీరాన్ని శ్రేష్ఠంగా ఉంచుతుంది. దేవాలయం గర్భగుడిలో గాలి సోకదు, సూర్యకిరణాలు ప్రసరించవు కనుక స్వచ్ఛత కోల్పోయే అవకాశం వుంది. అలాంటి వాతావరణంలో మారేడు ఆకులు స్వచ్ఛతను కలుగచేస్తాయి. అది మారేడు విశిష్టత. సూర్యుడిలో ఉండే తేజస్సు మారేడులో ఉంటుంది. శరీరం లోపలి భాగాల్లో, బయట వాతావరణంలో ఎక్కడ చెడు ప్రభావం ఉన్నా, దాన్ని హరిస్తుంది. మారేడు వల్ల తన భక్తులకు ఇన్ని ప్రయోజనాలున్నాయి కనుకనే మారేడంటే శివుడికి మహా ఇష్టం కాబోలు.

---

## తెమడ రంగును బట్టి జబ్బును ఊహించవచ్చు!



మనకు కొన్నిసార్లు దగ్గు వచ్చి తెమడ / కళ్లె / గల్ల పడుతుంటుందన్న విషయం తెలిసిందే. ఇలా తెమడ / కళ్లె / గల్ల పడటాన్ని తడి దగ్గు అంటుంటారు. ఇలా పడే తెమడ (కళ్లె) రంగును బట్టి రకరకాల వ్యాధులను కొంతవరకు అనుమానించి, వాటికి తగిన విధంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించవచ్చు.

ఉదాహరణకు తెమడ రంగు...

ఆకుపచ్చగా ఉంటే... దాన్ని సూడోమోనాడ్ అనే కుటుంబానికి చెందిన సూడోమొనాస్ అనే ఒక రకం బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల దగ్గు వస్తుండవచ్చు.

పసుపుపచ్చగా ఉంటే... క్లెబ్సిల్లా నిమోనియా తరహా ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు వచ్చే దగ్గుతో పాటు ఈ రంగులో తెమడ (కళ్లె) పడవచ్చు.

ఎర్రగా ఉంటే... సూడోమొనాలీ, నీమోకోకల్ వంటి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు ఎర్రరంగులో కళ్లెపడవచ్చు. కొన్ని సందర్భాల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చినప్పుడు కూడా ఎర్రరంగు కళ్లె పడవచ్చు. అయితే ఇలా ఎర్రరంగు పడ్డప్పుడల్లా అది క్యాన్సర్‌కు సూచన అని అందోళన పడాల్సిన అవసరం లేదు. ఇలా కనిపించేవాళ్లలోనూ క్యాన్సర్ ఉండేవారి శాతం చాలా తక్కువ.

నల్లగా ఉంటే... కాలుష్యం బారిన పడటం, పొగతాగడం వంటివి జరిగి ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ వస్తే అప్పుడు దగ్గుతో పాటు వచ్చే కళ్లె నల్లగా ఉండవచ్చు.

---

# భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ విహారం.. ఖండాంతరాలు దాటి..

**భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ... మన పక్షి ప్రేమికుడు సలీం అలీ మానసపుత్రిక. పక్షులు... ఖండాలు దాటి వస్తాయి. పర్యాటకులు... దేశాలు దాటి వస్తారు. పిల్లలు... ఏకంగా బడినే తెచ్చేస్తారు.**

భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ రాజస్థాన్‌లో ఉంది. ఈ ప్రదేశం దేశరాజధాని ఢిల్లీకి ఆ రాష్ట్ర రాజధాని జైపూర్‌కు సమదూరంలో ఉంది. ఆగ్రాలో తాజ్‌మహల్ చూసిన తర్వాత పశ్చిమంగా యాభై కిలోమీటర్లు ప్రయాణిస్తే భరత్‌పూర్‌లో ఉంటాం. ఏటా ఇక్కడికి సైబీరియా పక్షులు వస్తాయి. ఇక్కడ ఉన్నవి, అతిథులుగా వచ్చినవి కలిపి మొత్తం 370 పక్షిజాతులను చూడవచ్చు. అందుకే ప్రపంచంలోని ఆర్నిథాలజిస్టులు భరత్‌పూర్‌కి క్యూ కడతారు. ఏడాదికి లక్ష మంది పర్యాటకులకు తగ్గరు, వారిలో యాభై వేల మంది విదేశీయులే. స్కూలు పిల్లలైతే ఆ పరిసరాల జిల్లాలే కాదు ఢిల్లీ నుంచి కూడా ఎక్స్‌కర్షన్‌కి భరత్‌పూర్‌కి వస్తారు. పిల్లలకు వంద పేజీల పుస్తకంతో కూడా చెప్పలేనన్ని సంగతులను ఒక్క టూర్‌తో చెప్పవచ్చు. అందుకే బడి అప్పుడప్పుడూ అడవిలోకి వచ్చేస్తుంటుంది.

### ఏనుగు అంబారీ!

భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీలో ఎలిఫెంట్ సఫారీ, జీప్ సఫారీతోపాటు రిక్షా సఫారీ కూడా ఉంటుంది. పక్షులు శబ్దాలకు బెదిరి ఎగిరిపోకుండా ఉండాలంటే ఏనుగు మీద కానీ రిక్షాలో కానీ వెళ్లాలి. రిక్షావాలానే గైడ్‌గా వ్యవహరిస్తాడు. దట్టమైన అటవీప్రదేశంలోకి వెళ్లడానికి మాత్రం జీప్ సఫారీనే మంచి ఆప్షన్. ఇక్కడ సఫారీ పగలు మాత్రమే. ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఆరు గంటలకు ముగుస్తుంది. బర్డ్ శాంక్చురీ ప్రవేశ ద్వారం దగ్గరే జీప్ బుక్ చేసుకోవాలి. మితిమీరిన శబ్దాలను, హారన్‌లను అనుమతించరు. సొంత వాహనంలో వెళ్లినా సరే శాంక్చురీకి రెండు కిలోమీటర్ల దూరంలో ఆ వాహనాన్ని వదిలి టూరిజం శాఖ వాహనాల్లోనే లోపలికి వెళ్లాలి. ఇక్కడ ఫొటోగ్రఫీ, వీడియో షూటింగ్‌ను అనుమతిస్తారు. కానీ ఎంట్రీ టికెట్‌తోపాటు కెమెరాలకు చార్జ్ చెల్లించాలి.

### వేటాడే అడవి కాదిప్పుడు

ఇది ఒకప్పుడు భరత్‌పూర్ రాజుల వేటమైదానం. బ్రిటిష్ వైశ్రాయ్‌లు కూడా ఏటా ఇక్కడ డక్‌షూట్ నిర్వహించేవారు.

ఒక ఏడాది వైశ్రా య్ లార్డ్ లినిత్‌గౌ వేటలో వేలాది పక్షులు వేట ఆనందానికి బలయ్యాయి.

ప్రసిద్ధ పక్షి ప్రేమికుడు సలీం అలీ కృషితో నలభై ఏళ్ల కిందట ఈ ప్రదేశం పక్షి సంరక్షణ కేంద్రంగా మారింది.

1985లో ఇది వర ల్డ్ హెరిటేజ్ సైట్‌గా గుర్తింపు పొందింది.

అడవిలో నేల రాళ్ల మయం. సున్నటి కాలిబాట వంటి రోడ్డు కూడా ఉండదు. రాళ్లబాటలోనే నడవాలి. కాబట్టి ఈ టూర్‌లో మంచి షూస్ ధరించాలి.

ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ, జైపూర్ టూర్ ప్లాన్‌లో భరత్‌పూర్ కూడా ఇమిడిపోతుంది.

ఇదే మంచికాలం!

ఖండాంతరాల నుంచి వచ్చే వలస పక్షులను చూడాలంటే అక్టోబర్ నుంచి ఫిబ్రవరి మధ్యలో వెళ్లాలి. ఆహ్లాదకరంగా వెకేషన్ కోసమే అయితే ఆగస్టు నుంచి నవంబర్ వరకు ఎప్పుడైనా వెళ్లవచ్చు. గడ్డకట్టే చల్లని వాతావరణం నుంచి సమశీతోష్ణమైన వాతావరణాన్ని వెతుక్కుంటూ వచ్చే ఈ పక్షులకు ఆరు నెలల పాటు మంచి విడిది భరత్‌పూర్ బర్డ్ శాంక్చురీ. ఏదైనా కారణం చేత ఒక ఏడాది నీటి నిల్వలు లేకపోయినట్లయితే ఈ పక్షులు నీళున్న వేరే ప్రాంతాలను వెతుక్కుంటూ వెళ్లిపోతాయి. ఒకసారి ఈ చక్రం గాడి తప్పితే మళ్లీ పక్షులు ఈ ప్రదేశానికి రావడానికి చాలా ఏళ్లు పడుతుంది.

ఈ బర్డ్ శాంక్చురీ అసలు పేరు కేలాదేవ్ నేషనల్ పార్క్. ఈ పక్షి సంరక్షణ కేంద్రం భరత్‌పూర్‌కి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. అందుకే



భరత్‌పూర్ శాంక్చురీగా వాడుకలోకి వచ్చింది. ఆకాశంలో ఉండే ఇంద్రధనస్సు నేలకు దిగి పక్షుల రెక్కల్లో ఒదిగిపోయినట్లు ఉంటుంది. రంగురంగుల పక్షులు నీటిలో మునిగి చేపలు పట్టుకుని కడుపు నిండిన తర్వాత ఒడ్డుకు చేరతాయి. తడిసిన రెక్కలను విప్పార్చి సన్‌బాత్ చేస్తున్న దృశ్యం ఈ టూర్‌లో కనువిందు చేసే మరో ప్రత్యేకత.








## జగన్ అనే నేను' మీ సేవకుడిగా

# మరోసారి సేవచేసేందుకు సిద్ధం!

**జగన్ మాట ఇచ్చాడంటే.. చేస్తాడంతే.. తగ్గదేలే - చంద్రబాబు మ్యానిఫెస్టోకు శకుని చేతిలోని పాచికలకు తేడాలేదు**









**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :మార్చి 10:** బిందువు బిందువు సింధువైనట్టుగా, చేయి చేయి కలపి ప్రభంజనంలా ఇక్కడి సిద్ధమంటు ఉప్పెనలా తరలివచ్చిన, ఓ మహాసముద్రలా ఇక్కడి నుంచి కనిపిస్తుంది, ఇక్కడ కనిపిస్తుంది ఓ జన ప్రవాహం ఇంటి ఇంటికి సామాజిక వర్గాల సంక్షేమాన్ని, రాష్ట్ర ప్రగతిని ఇలాగే కాపాడుకుని మరో ఐదేళ్లు కొనసాగేందుకు మద్ధతుగా వచ్చిన సైన్యానికి మీ బిడ్డ సెల్యూట్ చేస్తా ఉన్నాడునా అక్కచెల్లమ్మలు, నా అవ్వతాతలు, నా అన్నదమ్ములు, వాలంటీర్లకు, అభిమానులకు మీ జగన్ అభినందనలు తెలుపుతున్నాడు. మరికొన్ని రోజుల్లో జరగబోతున్న ఎన్నికల మహాసంగ్రమానికి, అందులో పేదవాడి భవిష్యత్తును కాపాడేందుకు, వారికి తోడుగా ఉండేందుకు మీరంత సిద్ధమా!

పార్టీల పొత్తుతో బాబు, ప్రజలే బలంగా మనం.. తలపడబోతున్న మహాసంగ్రామంకి మీరంత సిద్ధమా!జగన్ ను ఒడించాలని వారు పేదలను గెలిపించాలని చేయబోతున్న ఈ యుద్ధంలో మరో చారిత్రక విజయాన్ని సొంతం చేసుకువాటనికి మీరంత సిద్ధమా!

సిద్ధం అంటే ప్రజలు చేసే యుద్ధం, సిద్ధం అంటే ఒ ప్రజా సముద్రంఇప్పటికే ఉత్తరాంధ్ర సిద్ధం, ఉత్తర కోస్తా సిద్ధం, రాయలసీమ సిద్ధం, దక్షిమకోస్తా కూడా సిద్ధంవిశ్వనియతకు వంచనకు మధ్య జరగబోయే యుద్ధంలో,, కృష్ణుడి పాత్ర మీది, అర్జునుడి పాత్ర మీ బిడ్డది జమ్మిచెట్టు మీద దాటి ఉంచిన ఒటు అనే అస్త్రాన్ని , అడ్డపడుతున్న పెత్తందారుల మీద ప్రయోగించాల్సని సమయం వచ్చేసింది నాకు చంద్రబాబుకు ఉన్నట్లుగా నాకు 10మంది పోలిటికల్ స్టార్ క్యాంపెయినర్లు లేదు, అబద్ధాలకు రంగులు పూసే పచ్చ మీడియాలేదు, రకరకాల పార్టీలతో పొత్తులు లేవు.. ఒంటరిగానే ఎన్నికలకు వెళ్లతున్నా నాకు ఉన్నదల్లా., నక్షత్రాలు ఉన్నన్ని పేదింటి స్టార్ క్యాంపెయినర్లు ప్రతి గడపలో ఉన్నారు ఈ ప్రజానికంలో మీలో ప్రతి ఒక్కరు మీ బిడ్డకు మీరంత స్టార్ క్యాంపెయినర్లుగా నడుం బిగించాలి. నాలుగు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేస్తుంది, చంద్రబాబు కూటమిలో 3 పార్టీలో, చంద్రబాబు జెబులో మరో జాతియ పార్టీ.. వీరంత దాడి చేయటానికి రెడీగా ఉన్నారువీరందరిది కూడా వీరందరికి సైన్యాధిపతులే తప్పా, సైన్యం లేదు, ఇందులో కొన్ని పార్టీలు గత ఎన్నికల్లో నోటతో కూడా పోటి పడలేకపోయాయి, తమ స్వార్థంకోసం రాష్ట్రాన్ని విడగోట్టిన పార్టీ, ప్రజల చేతిలో చిత్తుగా ఒడిపోయిన పార్టీలు, ఇటువంటి వారందరు మనకు పోటీగా వస్తున్నారు.. వీరందరి మధ్య మనం మంచి చేసి సిద్ధం అంటున్నాం, కానీ వారు చెప్పుకునేందుకు మంచి లేదు కాబట్టి పొత్తులు కోసం ప్రాకులాడుతున్నారుమనకు ఉన్న ప్రజాబలం ముందు నిలబడలేక ఏపీ సైకిల్ చక్రం తిరగటంలేదని, ఢీలిలో దత్తపుత్రుడితో కలసి మోకరిల్లుతా ఉన్న పరిస్థితులు ఉన్నాయిజగన్ తన మేనిఫేస్టో పూర్తిగా అమలు చేయకపోయి ఉంటే, చంద్రబాబు ఇన్ని పొత్తులు కోసం ప్రాకులాడుతున్నారు,, దీనికి కారణం మనం చేసిన మంచి, అన్ని వర్గాల్లో మనం చూపించిన కమిట్మెంట్ఈ రోజుమన పార్టీ నిండుగా విరగకాసిన మామిడి చెట్లులా ఉంటే చంద్రాబాబుబు వెన్నుపోట్లు పోడిచి తన పాపాలకు ఫలితాలు అనుభవిస్తు తెగులు పట్టిన చెట్టులా చంద్రబాబు పరిస్థితి ఉంది మనం చేసిన మంచిని మన నాయకులు ప్రతి గడపకు తిరుగుతుంటే, చంద్రబాబు గత ఐదేళ్లగా తన పెత్తందారుల వెంటే తిరుగుతున్నాడు. ఇది జగన్ మార్క్ రాజకీయం, మీ జగన్ రాజకీయంలో విలువలు ఉన్నాయి, ఇంటిఇంటికి మంచి చేశాం, ఇంటిఇంటి అభివృద్ధి కనిపిస్తుంది, మన ఫ్యాన్ తిరిగాలంటే కరెంట్ ఇతర పొత్తుల నుంచి రాదు నేరుగా ప్రజల నుంచి వస్తుంది, ఇంటి ఇంటికి చేసిన మంచి నుంచి వస్తుంది, నవరత్నాలు నుంచి వస్తుందిమాట తప్పకుండా మేనిఫెస్టోని భగవత్గీతగా, ఖురాన్ గా, బైబిల్ గా భావించి, అవన్ని అమలు చేశాం కాబట్టి మన ఫ్యాన్ కు కరెంట్ వస్తుందిచంద్రబాబు సైకిల్ కు చక్రాలు లేవు, టైర్లు లేవు, చంద్రబాబు సైకిల్ తుప్పుపట్టింది.. ఆ తప్పు పట్టిన సైకిల్ తోయటానికి వేరే పార్టీలు కావాలి.చంద్రబాబు పేరు చెబితే గుర్తువచ్చే ఒక్క స్కీం కూడా లేదు.. అందుకే పొత్తు కోసం ప్యాకేజీ ఇచ్చి దత్తపుత్రుడిని తెచ్చుకున్నాడు.. ఎందుకంటే సీఎం సీటు అడగడు, ఎందుకు తక్కువ సీట్లు ఇస్తున్నావని ప్రశ్నించడు, అవసరమైతే గ్లాసుని చంద్రబాబుకి అమ్మేస్తాడు.. చంద్రబాబు డ్రామ ఆడమంటే డ్రామా ఆడతాడు, సైకిల్ దిగమంటే దిగుతుడు, ఎక్కమంటే ఎక్కుతాడు2014లో కూటమిగా ఏర్పాడి ఒకే స్టేజీ మిద కూర్చుని ప్రసంగాలు చేశారు, ఒకే ప్రకటనలో ఇలా ముగ్గురు కూడా ఫోటోలు వేసుకుని చంద్రబాబు సంతకం పెట్టి ఇంటి ఇంటికి పాంప్లెట్ పంపించాడు.

రుణమాఫీ పైన సంతకం, డ్వాక్రా రుణాలు మాఫి సంతకం, మహాలక్ష్మీ పథం, నిరుద్యోభృత్తి, బీసీ సబ్ ప్లాన్, చేనత రుణాలు మాఫి, 3 సెంట్ల స్థలం, పక్కా గృహాలు మంజూరు చేస్తాం, రాష్ట్రాన్ని సింగపూర్ గా మార్చేస్తాం. ఇదే కూటమిగా 2014లో ఇచ్చిన హామీలు, ఇందులో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటైన అమలు అయ్యాయా? ప్రత్యేక హెూదా ఇచ్చారా

ఇవి గతంలో చేయకుండా, మరోసారి ఇదే డ్రామాను ఇదే పొత్తును ఇంతకన్నా ఎక్కువ హామీలు ఇస్తు చంద్రబాబు పొత్తుల డ్రామాతో మీ ముందుకు వస్తున్నారుచంద్రబాబు పొత్తుతో ఎవరికైన ప్రయోజనం జరిగిందా? ఏ ఒక్కరు మంచిచేయకపోగా, ప్రజలకు మంచి చేసిన జగన్ ను టార్గెట్ చేయటమే వీళ్ల ఏకైన ఆజెండా.. చంద్రబాబుకి అధికారమేందుకు అంటే ప్రజలకు మంచి చేయటానికి కాదు, ప్రజలనుదోచుకునేందుకు, పంచుకునేందుకా అధికారం కావాలిఅడ్డగోలుగా మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు, తాజా హామీలు చూస్తే నరకలోకానికి నారా లోకానికి రమ్మంటే ఎవరు రారు కాబట్టి ఎంట్రెన్స్ లో స్వర్గం చూపించి తర్వాత నరకం చూపించేందుకు వస్తున్నారు. అందులో భాగంగానే చంద్రబాబు కిచిడి మేనిఫెస్టో తీసుకువచ్చాడు అందులో భాగంగా వారు చూపించే గ్రాఫిక్స్, పచ్చ మీడియా ప్రచారాలు, చంద్రబాబు వాగ్ధానాలు శకుని చేతిలో పాచికలకు తేడా ఉందా? కానీ మనం కోవిడ్ సమయంలో కూడా మాట దాటకుండ సంక్షేమ పథకాలు ఇంటి ఇంటికి అందించాం. నేరుగా అక్కచెల్లమ్మల ఖాతాలోకి వివక్ష, లంచాలు లేకుండా రూ. 2.60 లక్షల కోట్లు పంపించాం.

నాన్- డీబీటీ ఖర్చు రూ.1.10లక్ష కోట్లు, ఈ రెండు కలిపితే మొత్తం రూ.3.70 లక్షల కోట్లు ఖర్చు చేశాం.. ప్రజలకు ఇచ్చిన సోమ్ము సంవత్సరానికి రూ.70వేల కోట్లు ఎక్కడ లంచాలు లేకుండా అందించాం, మనందరం చేసిన సంక్షేమాన్ని తట్టుకోలేక రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారని వాదించారు. ఇప్పుడు అదే నోటితో మరోసారి మోసం చేసేందుకు, చెప్పేవీ అబద్ధాలు కాబట్టి, హద్దులేందుకు అనుకుని ఆరు వాగ్ధానాలు వదిలారు.. ఏటా ఖర్చు ఎంత అవుతుందని లెక్కిస్తే..... మనం అమలు చేస్తున్న పథకాలు కోనసాగాల్సిందే

- 66 లక్షల మంది పింఛన్ కు రూ. 24వేల కోట్లు- ఉచితం విద్యుత్ కు-రూ.11వేల కోట్లు
- ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, 108- 4,400కోట్లు
- ఫీజు రీయంబర్సెమెంట్, విద్యా దీవెన, వసతి దీవెన- 5000కోట్లు
- సంపూర్ణ భోజనం- రూ 2000కోట్లు
- గోరు ముద్ద- రూ1900 కోట్లు
- ఉచిత బియ్యం- రూ. 4,600 కోట్లు

ఖచ్చితంగా చేయాల్సిన ఈ 8 ఫథకాలు,, వీటితో చంద్రబాబు హామీ ఇచ్చి ఫథకాల ఖర్చు లెక్కిస్తే రూ , 73600 కోట్ల, బీసీలకు పింఛన్ కూడా లెక్కిస్తే 13,870 కోట్లు, చంద్రబాబు చెప్పిన ఆరు సీక్సులు, మరో ఫథకానికి రూ. 52700 కోట్లు అంటే మొత్తం కలిసి 1.40లక్ష కోట్లు ఖర్చు అవుతుంది.ప్రతి సంవత్సరం రూ. 1.40కోట్లు ప్రజలకు ఇస్తానంటున్నారు, మీ బిడ్డ ఎంతో కష్టపడి ఇవ్వగలిగింది సంవత్సరానికి రూ. 70వేల కోట్ల... దానికి రెట్టింపు చంద్రబాబు ఇస్తానని చెప్పటం చూస్తే మరోసారి మోసం చేయటానికి వచ్చుడాని అర్ధమవుతుందిపేద ప్రజలు మరోసారి నమ్ముతారేమో అని వచ్చారు, చెప్పే అబ్ధాదాలకు హద్దులేకుండా చెప్పేస్తున్నాడు, బాబు మేనిఫేస్టో ఎలాంటిదంటే బంగారు కడియం కోసం పులిని నమ్మనట్లు ప్రజలు కూడా నమ్మి మోసపోయినట్లే

మీ బిడ్డ 130సార్లు బటన్ నోక్కాడు, అక్కచెల్లమ్మలకు నేరుగా రూ. 2.70లక్షల కోట్లు అందించాం. ఇవన్ని కోనసాగాలంటే ఈ ప్రయోజనాలు అందుకున్న ప్రతి కుటుంబం స్టార్ క్యాంపెయినర్లుగా బయటికిరావాలి, మీతో పాటు అందిరతో ఒటు వేయించాలి. పోరపాటు జరిగితే పేదవాడి భవిష్యత్తు అంధకారమే అని ప్రతి ఇంటికి చెప్పాలి. ప్రతి ఇంటి ప్రతి పేదకు ఈ ఎన్నికలు ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరికి చెప్పాలి, వారి భవిష్యత్తు ఎంత అవసరమో వివరించటం ముఖ్యం

2019లో జగన్ ఒక మాట చెప్పాడు.. మీ బిడ్డ వస్తాడు మంచి రోజులు తీసుకువస్తాడు.. అని ఆరోజు చెప్పా.. మళ్లి ఐదేళ్ల తర్వాత మరో మాట చెబుతున్నా.. ఈ మాటను ప్రతి ఇం ట్లోను, ప్రతి ఊర్లోను చెప్పండి.. జరుగుతున్న మంచి కోనసాగాలంటే మళ్లి జగనన్ననే తెచ్చుకుందాని చెప్పండిబాబు అనే మాయలేడి వలలో పడవద్దన చెప్పండి, మళ్లి జగనన్ననే సీఎం చేద్దం, మరింత మంచి చేయించుకుందామని ప్రతి ఒక్కరికి చెప్పండి

మీకోసం నిలబడ్డ జగన్ కు అర డజన్ బాణాలు ఎక్కుపెట్టాయి..

అయినా అన్న పొత్తులను నమ్ముకోలేదు, ఆదేవుడిని నమ్ముకున్నాడు,, అన్న ఒంటరిగానే సింహంలా నిలబడ్డడాని చెప్పండి

మన అన్న ఎప్పుడు మోసాలను నమ్ముకోలేదని ప్రతి ఇంటికి చెప్పండి, మన అన్న చేసిన మంచి, మంచి పోందిన ప్రజల్నే నమ్ముకున్నాడని చెప్పండి.. మన అందరి చేయి చెయి కలపాలి మనమంతా సిద్ధం అని చెప్పండి

సీఎంగా అన్న మళ్లి వస్తేనే పింఛన్ వస్తుంది, అమ్మఒడి వస్తుంది, చేయూత అందుతుంది, రైతు భరోసాగా రైతన్నకు తోడుగా ఉంటుంది, విద్యా దీవెన, వసతి దీవెన వస్తుందని చెప్పండి.. జగన్ ని గెలిపిస్తేనే అక్కచెల్లమ్మల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు వస్తాయని ప్రతి ఇంటికి చెప్పండి.. సీఎంగా జగన్ వస్తేనే ప్రభుత్వ బడి, ప్రభుత్వ ఆసుపత్రి, నవరత్నాలు వస్తాయని చెప్పండిఈ పథకాలు అందుకున్న మనందరం స్టార్ క్యాంపెయినర్లుగా బయటికి రావాలని, అసెంబ్లీకి ఒక ఒటు, పార్లమెంట్ కు ఒక ఒటు ప్రతి ఒక్కరికి చెప్పండి, అంతేకాదు చంద్రబాబుకు ఒటు వేయటమంటే పథకాల రద్దకు ఆమోదం తెలిపినట్లు అని చెప్పండివివక్ష రాజ్యం మళ్లి వస్తుంది, ఎవరన్న చనిపోతే కాని ప్రభుత్వ పథకాలు వచ్చే పరిస్థితి వస్తుందిని చెప్పండి, వాలంటీర్ వ్యవస్థ రద్దుకు ఒటు వేసినట్లు, ఇంగ్లీష్ మీడియ రద్దుకు ఒటు వేసినట్లు అని ప్రతి ఇంటికి వెళ్లి చెప్పండి పోరపాటున బాబుకు ఒటు వేయటమంటే వైద్యంకోసం అప్పులుకావటే, రైతులు మళ్లి మోసపోవటమే అని చెప్పండిపోరపాటున బాబుకు ఒటు వేయటమంటే చంద్రముఖిని నిద్రలేపి మన ఇంటికి తెచ్చుకున్నట్లే గతంలో చంద్రబాబు మంచి చేయలేదు కాబట్టి మాయ చేసి ఒటు అడుగుతున్నాడు వైసీపీకు ఒటు వేయటమంటే మీ బిడ్డ బంగారు భవిష్యత్తుకు ఒటు వేసినట్లు, మన పేదరికం సంకెళ్లను తెంపుకోవటానికి, మనభవిష్యత్తు కోసం ఒటు వేయటం అని చెప్పండి.. ప్రతి ఇంటికి ప్రతి ఊరుకి ఇంత మంచి చేశాం కాబట్టి 2019కు మించిన మేజార్టీ 175/175 ఎమ్మెల్యు 25/25 ఎంపీ గెలవటానికి సిద్ధమా

జగన్ మాట ఇచ్చాడంటే తగ్గదేలేమన మేనిఫేస్టో త్వరలో విడుదలం చేస్తాం.. చేయగలిగిందే చెబుతాం. జగన్ మాట ఇచ్చాడంటే చేస్తాడంతే.. తగ్గదేలేదు- ఏపీలో మనం ప్రారంభించిన పరిపాలన స్వర్ణయుగానికి దారి తీస్తుంది, పేదరికం సంకెళ్లను తెంచుకుని వారి అడుగులు మందుకువ్వెయాలని నా కల- పేద పిల్లలకు క్వాలిటీ చదువు అందించటం నా లక్ష్యం- అక్కచెల్లమ్మల ముఖం మీద చిరునవ్వులే ఉండాలని నా కల- కరువు లేకుండా వ్యవసాయాన్ని మార్చాలని రైతులకు అండగా ఉండాలని నాకల ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, బీసీలు పేదరికంలో ఉండకూడదు, వారికి కావాల్సని మీ బిడ్డ సంకల్పం- వైద్యం కోసం అప్పులుపాలు కాకుండ చేయాలని నా కల- వీటన్నిటిని నేరవేర్చేందుకు మాత్రమే మీ బిడ్డకు కావాలిలంచాలు, వివక్షలు లేకుండా ఉండాలని నా కలచదువులో మార్పులు తీసుకువచ్చాం, పారిశ్రామికంగా మౌలికసదు పాయాల పరంగా ఏపీ నెం.1 దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ఈ ప్రయాణం మధ్యలో ఉంది, ఈ ప్రయాణం ముందుకు పోవాలి ఈ దిశగా ప్రయాణం కోసం మనకు అధికారం కావాలి, పేదవాడి భవిష్యత్తు మార్చాలనే మనకు అధికారం కావాలి అధికారమంటే మీ బిడ్డకు వ్యామోహంలేదు, మీ బిడ్డ అధికారం కోరుకునేదేమిటంటే మీ బిడ్డ పేరు ప్రతి చరిత్ర పుస్తకంలో ఉండాలనే మీ బిడ్డ కోరిక, ప్రతి పేదవాడి ఇంట్లో ఒక ఫోటో ఉండాలని కోరిక.. దానికోసమే మీ బిడ్డ అధికారం అడుతున్నాడు.. మంచి చేసేందుకు మీ బిడ్డ సంకల్పిస్తున్నాడు

**కార్యకర్తలకు, వాలంటీర్లకు ఒక్క మాట**

ఇన్ని పదవులు గతంలో ఏ పార్టీ ఇవ్వలేదు, మీరందరు నా కుటుంబ సభ్యులు, వారందరికి ఖచ్చితంగా మంచి జరుగుతుంది. వారికోసం చరిత్రలో ఎన్నడు లేని విధంగా పదువులనిచ్చి గెలిపించుకుని ఇంతగా అవకాశాలు ఇచ్చి న పార్టీ చరిత్రలో వైసీపీ తప్ప మరో పార్టీలేదు అని చెప్పటానికి గర్వపడుతున్నా

ఐదేళ్ల మన పరిపాలన చూశారు, చంద్రబాబు పరిపాలన చూశారు.. కాబట్టి మిమ్మల్ని అడుగుతున్నా... మీకు ఏలాంటి నాయకుడు కావాలినాయకుడంటే ఎన్నికల సమయంలో రంగులరంగులు మార్చే ఊసరవల్లిలా రంగురంగుల మేనిఫేస్టో తీసుకువచ్చి చెత్తబుట్టలో పడే చంద్రబాబు వంటి నాయకుడు కావాలామాట మీద నిలబడే నాయకుడు కావాలా నాయకుడంటే తగ్గదేలే అని చెప్పే నీ జగన్ లాంటి నాయకుడు కావాలా?నాయుకుడంటే నాలుగు సార్లు ఆలోచించి మాట ఇవ్వాలి, ఇచ్చిన మాట తప్పకూడదు, మడమ తిప్పకూడదు మేనిఫేస్టోలో 90శాతం అమలు చేశామని చెప్పుకుని పరిస్థితి.. ఇది నాయకుడంటే.. ఇది పార్టీ అంటేప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి, అది మా నాయకుడు, అలాంటి వాడు మా నాయకుడు అని చెప్పుకోగలగాలి. అలాంటి నాయకుడు ఉన్నప్పుడే ప్రతి కార్యకర్తత ఇంటికి వెళ్లి దేవుడు దయతో మా జగనన్న ఇవన్నిచేశాడుని చెప్పుకుని గర్వంగా తిరిగాలి నాయకత్వం అంటే విశ్వనీయత అనే పునాదుల మీద పెరుగుతుంది.పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండా ఉంటా, ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి, ప్రతి పేదకు మంచి చేశాం, ఈ రోజు రాష్ట్రంలో కుప్పం నుంచి ఇచ్చాపురం వరకు ప్రతి ఇంటికి మంచి జరిగింది. వై ఏపీ నీడ్స్ అనే కార్యక్రమంలో మీ సచివాలయ పరిధిలో జరిగిన మంచి చూస్తా ఉన్నారు. ప్రతి గ్రామంలో మంచి జరిగి నేరుగా రూ.20కోట్లు ప్రతి గ్రామానికి చేరాయిఈ మార్పు గతంలో ఎన్నడు జరగనిది, ప్రతి ఊరుకి మంచి చేశాం, వ్యవసాయం బాగుపడింది, ప్రతి విద్యార్థి బాగున్నారు, ప్రతి అక్కచెల్లెలు బాగున్నారు. అందుకే అంటున్న వై నాట్ 175 అని చెబుతున్న, ఒక్క ఎమ్మెల్యే, ఒక్క ఎంపీ కూడా తగ్గకూడదు, ఇది కేవలం పేదలకు పెత్తందా రులకు మధ్య జరిగే యుద్ధం.. పెత్తందారులను ఒడించి పేదల ప్రయోజనాలను కాపాడేందుకు మీరంత సిద్ధమా!ఈ యుద్ధం మాట ఇచ్చి నిలబెట్టుకున్న మనకు మాటి ఇచ్చి తప్పనవారికి యుద్ధం విశ్వశనీయతకు వంచనకు మధ్య యుద్ధం ఈ యుద్ధానికి మీరంత సిద్ధమాజరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరం ఒక సైన్యంగా పనిచేయటానికి పచ్చ మీడియా తప్పుడు కథనాలనుంచి కాపాడేందుకు మీరంత సిద్ధమా! సిద్ధమైతే.. ప్రతి ఒక్కరు మీ ఫోన్లు లైట్ ఆన్ చేసి సిద్ధం అనిచెప్పండి


ఇలా వెలుగుల పాలనలో ప్రయాణానికి మరోసారి సిద్ధం అని చెప్పండిదేవుడి దయ ప్రజలందరి దీవెనలతో, మరో రెండు నెలల 'జగన్ అనే నేను' మీ సేవకుడిగా సిద్ధం!







# శర్వానంద్ త్రిబుల్ బొనాంజా.. 37 క్రేజీ లుక్ వైరల్



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ ఒకే రోజు వరుసగా సినిమాల అప్‌డేట్స్ ఇస్తూ మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నాడు. ఇప్పటికే 36 సినిమాలకు సంబంధించిన వార్తను షేర్ చేసి మూవీ లవర్స్‌ను ఖుషీ చేసిన శర్వానంద్.. తాజాగా 37 ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన కూడా చేసి.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తాజా చిత్రాన్ని చేస్తున్నాడు శర్వానంద్.ఈ టాలెంటెడ్ హీరోకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రేమ, నవ్వుల కలయికను ఇదివరకెన్నడూ లేని విధంగా సెలబ్రేట్ చేసుకునేందుకు రెడీగా ఉండండి. అద్భుతమైన ఫన్ రైడ్.. అంటూ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సరికొత్త న్యూస్‌ను అందరితో పంచుకుంది. తాజా లుక్ నెట్టింట వైరల్ అవుతోంది.బర్త్ డే సందర్భంగా శర్వానంద్ టీం 36కు సంబంధించిన నయా అప్‌డేట్‌ను షేర్ చేసింది. ఈ మూవీ పూజా కార్యక్రమాలతో నేడు ఘనంగా ప్రారంభమైంది. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చారు.మరోవైపు గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ షేర్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. 36 లాంచింగ్ స్టిల్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. శర్వానంద్ మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో నటిస్తోన్న శర్వానంద్ 35 చిత్రానికి మనమే టైటిల్‌ను ఫైనల్ చేశారని తెలిసిందే. ఈ మూవీ ఫస్ట్ లుక్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది.

# భారతీయులంతా సిగ్గుపడాలి.. స్పెయిన్ మహిళ గ్యాంగ్‌రేప్‌పై చిన్మయి



స్పెయిన్‌కు చెందిన టూరిస్టు మహిళపై కొంత మంది యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ప్రముఖ గాయని చిన్మయి శ్రీపాద తాజాగా స్పందించారు. ఈ ఘటనతో భారతీయులంతా సిగ్గుపడాలని అన్నారు.

శుక్రవారం జార?ండ్‌లోని దుంకా జిల్లాలో స్పెయిన్‌కు చెందిన మహిళపై కొంత మంది యువకులు సామూహిక లైంగిక దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. స్పెయిన్‌కు చెందిన జంట అంతర్జాతీయ టూర్‌లో భాగంగా బంగ్లాదేశ్ నుంచి ద్విచక్ర వాహనంపై దుంకా వచ్చారు. వీరు హన్సిదిహా పోలీసుస్టేషన్ పరిధిలోని కురుమహత్‌లో శుక్రవారం రాత్రి ఒక గుడారంలో ఉండగా.. అక్కడకు వచ్చిన నిందితులు బాధితురాలిపై అఘాయిత్యానికి పాల్పడ్డారు.ఈ ఘటనపై దేశవ్యాప్తంగా పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక సమాజంలో మహిళలపై జరుగుతున్న దారుణాల గురించి నిత్యం గొంతెత్తే చిన్మయి సైతం ఈ ఘటనపై సీరియస్ అయ్యారు. 'కొంత మంది భారతీయులు ఒలింపిక్‌లో పతకాలను గెలుచుకున్నప్పుడు భారతీయులంతా గర్వప డతారు. అలానే కొంతమంది పురుషులు అత్యాచారాలు చేసినప్పుడు భారతీయులంతా కూడా సిగ్గు పడాలి' అంటూ ఘాటుగా స్పందించారు. ఈ మేరకు ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ప్రస్తుతం చిన్మయి చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.

## శర్వానంద్ అడ్వెంచరస్ రైడ్.. 36 లాంఛింగ్ స్టిల్స్ వైరల్



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల అప్‌డేట్స్‌తో అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ముందుగా ప్రకటించినట్టుగానే 36కు సంబంధించిన నయా అప్‌డేట్‌ను షేర్ చేసింది. ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చారు.గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ షేర్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. 36 లాంఛింగ్ స్టిల్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శర్వాకు జోడీగా కృతి శెట్టి నటిస్తోంది.శర్వానంద్ మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో శర్వానంద్ 35 చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీకి మనమే టైటిల్ ఫిక్స్ చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఇక ఈ పోస్టర్‌లో శర్వానంద్ పక్కనే చిన్న బాబు కనిపిస్తున్నారు. పాపులర్ బ్యానర్ ఎపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా షూటింగ్ పూర్తయింది.

# హాలీవుడ్ నుంచి మరో క్రేజీ యానిమేషన్ మూవీ..

### అదిరిపోయిన 'ది వైల్డ్ రోబోట్' ట్రైలర్

హాలీవుడ్ దిగ్గజ నిర్మాణ సంస్థ యూనివర్సల్ పిక్చర్స్‌నుంచి మరో క్రేజీ మూవీ రాబోతుంది. ప్రముఖ ఇంగ్లీష్ రచయిత పీటర్ బ్రౌన్ యొక్క 2016 బెస్ట్ సెల్లింగ్ బుక్ 'ది వైల్డ్ రోబోట్' ఈ బుక్‌ను యానిమేషన్ రూపంలో తీసుకు రాబోతుంది యూనివర్సల్ పిక్చర్స్. లుపిటా న్యోంగో, పెడ్రో పాస్కల్, కేథరీన్ ఓ'హారా, బిల్ నిఘీ, ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ చిత్రానికి క్రిస్ సాండర్స్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం




షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం గ్రాఫిక్స్ పనుల్లో బిజీగా ఉంది.ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. అనుకోకుండా ఒక ఐలాండ్‌లో కొట్టుకువస్తుంది రోబోట్. అయితే రోబోట్‌ను చూసిన జంతువులు తనని వింతగా చూస్తుంటాయి. అయితే ఐలాండ్‌లో ఇరుక్కుపోయిన రోబోట్ అక్కడి జంతువులతో ఎలా కలిసిపోయింది.


అసలు ఆ రోబోట్ అలా ఎక్క డకు వచ్చింది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఫుల్ యాక్షన్ అడ్వెం చర్‌గా సాగిన ఈ ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

# రాక్షసుడ్ని చంపాలంటే బ్రహ్మరాక్షసుడు రావాలి



'అన్ని ఎలిమెంట్స్ ఉన్న కమర్షియల్ ప్యాక్డ్ మూవీ 'భీమా'. ఈ సినిమాలో నా క్యారెక్టరైజేషన్ చాలా కొత్తగా ఉంటుంది' అన్నారు హీరో గోపీచంద్. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఈ సినిమాకు ఎ.హర్ష దర్శకుడు. కె.కె.రాధామోహన్ నిర్మాత. ప్రియా భవానీశంకర్, మాళవికశర్మ కథానాయికలు. ఈ నెల 8న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గోపీచంద్ విలేకరులతో ముచ్చటిస్తూ చెప్పిన సంగతులివి..'రాక్షసుడ్ని చంపాలంటే బ్రహ్మరాక్షసుడు రావాలి.. ఈ కథ అదే నేపథ్యంలో సాగుతుంది. ఇందులోని సెమీ ఫాంటసీ ఎలిమెంట్‌ని దర్శకుడు చాలా గొప్పగా ఆవిష్కరించాడు. ప్రతి యాక్షన్ సీక్వెన్స్‌లో అద్భుతమైన ఎమోషన్ ఉంటుంది. అది అందరికీ నచ్చుతుంది.కోవిడ్ టైమ్‌లో దర్శకుడు హర్ష ఓ పోలీస్ కథ చెప్పాడు. ఎందుకో అ కథకు కనెక్ట్ కాలేకపోయాను. ఇంకేదైనా కాప్ సబ్జెక్ట్ ఉంటే తీసుకురమ్మన్నాను. ఎనిమిది నెలల సమయం తీసుకుని ఈ కథ చెప్పాడు. కథ, కథలోని నా కేరక్టరైజేషన్, ఇందులో సెమీ ఫాంటసీ ఎలిమెంట్ నాకు చాలా నచ్చాయి. అలా 'భీమా' మొదలైంది.'భీమా' పాత్రలో గొప్ప ఇంటెన్సిటీ ఉంటుంది. ప్రేమ, ఎమోషన్స్, రొమాన్స్ అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. సినిమా చూసి బయటికి వచ్చాక కూడా కథ మనల్ని వెంటాడుతుంది. అంతటి భావోద్వేగాలతో ఆకట్టుకుంటుంది. ఇక ప్రతి యాక్షన్ సీన్ రోమాంచితంగా అనిపిస్తుంది.గోలీమార్, ఆంధ్రుడు, శౌర్యం చిత్రాల్లో నేను పోలీస్ పాత్రల్ని పోషించాను. అయితే ఆ మూడింటికి పూర్తి భిన్నమైన పోలీస్ పాత్ర ఇది. పోలీస్ క్యారెక్టర్‌లోని సెమీ ఫాంటసీ ఎలిమెంట్స్ చాలా కొత్తగా అనిపిస్తాయి. నా కెరీర్‌లో 'భీమా' ఓ వైవిధ్యమైన చిత్రంగా నిలిచిపోతుందనే నమ్మకం ఉంది.హర్ష అనుభవం ఉన్న దర్శకుడిలా సినిమాను మలిచాడు. ఇందులో స్క్రీన్‌ప్లే గ్రిప్పింగ్‌గా ఉంటుంది. ఓ కొత్త అనుభూతిని ఇచ్చే సినిమా ఇది. ప్రచార చిత్రాలను చూసి ఈ సినిమాను అందరూ 'అఖండ'తో పోలుస్తున్నారు. నిజానికి 'అఖండ'కూ ఈ సినిమాకూ సంబంధం ఉండదు. పరశురామక్షేత్రం నేపథ్యంలో జరిగే కథ ఇది. ఏదేమైనా విడుదలకు ముందు 'అఖండ'తో పోల్చడం సినిమాకు లాభమే అనుకుంటున్నా (నవ్వుతూ).ఈ సినిమాలో హీరోయిన్ల పాత్రలు కథలో చాలా కీలకంగా ఉంటాయి. వాళ్ల పాత్రలకు ఓ పర్పస్ ఉంటుంది. సాంకేతికంగా అన్ని విధాలా సినిమా వండర్ అనిపించేలా ఉంటుంది. నా తదుపరి చిత్రాల గురించి చెప్పాలంటే..శ్రీను వైట్లతో చేస్తున్న సినిమా 30శాతం పూర్తయింది. తర్వాత ప్రసాద్‌గారితో ఓ సినిమా ఉంటుంది. యూవీ క్రియేషన్స్‌లో కూడా ఓ సినిమా ఉంటుంది.

# అసాధ్యమైన కల సాకారం.. విశ్వక్ సేన్ గామిపై ఎస్ఎస్ రాజమౌళి



టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం గామి అడ్వెంచరస్ ఫాంటసీ ఫిల్మ్‌గా వస్తోన్న ఈ చిత్రానికి విద్యాధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. విశ్వక్ సేన్ అఘోరాగా కనిపించనుండగా.. చాందినీ చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే మేకర్స్ గామి ట్రైలర్‌ను లాంచ్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమాపై స్టార్ డైరెక్టర్ రాజమౌళి ప్రశంసలు కురిపిస్తూ.. ఓ మెసేజ్‌ను అందరితో పంచుకున్నాడు.అసాధ్యమైన కలలు కానీ వాటిని సాకారం చేయడం కోసం వారి చెమటోడ్చి పని చేశారని.. నిర్మాత కార్తీక్, దర్శకుడు విద్యాధర్ నన్ను కలు సుకుని, ఇంప్రెసివ్ విజువల్స్ సాధించడంలో వారి 4 సంవత్సరాల ప్రయత్నాల గురించి మాట్లాడినప్పుడు నాకు అనిపించింది. మార్చి 8న విడుదల కానున్న గామి టీమ్ మొత్తానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసు కొచ్చాడు .నే నెవరో.. అసలు ఎక్కడినుంచి వచ్చానో.. నాకీ సమస్య ఎప్పటి నుంచి ఉందో.. ఎంత ప్రయ త్నించినా గుర్తు రావట్లేదు.. అంటూ విశ్వక్‌సేన్ వాయిస్ ఓవర్‌తో సాగుతున్ సంభాషణలు సస్పెన్స్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఇదివ రకెన్నడూ టచ్ చేయని కథాంశాన్ని సిల్వర్ స్క్రీన్‌పై సరికొత్తగా చూపి ంచబో తు న్నాడా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు ట్రైలర్ చూసిన సినీ జనాలు.ఇటీవలే గామి మేకింగ్ వీడియోను విడుదల చేయగా.. ఒక మనిషి తన భయాన్ని జయించటానికి చేసే అసాధ్యమైన, తెలియని ప్రయాణం అంటూ విశ్వక్‌సేన్, చాందినీ చౌదరి మంచు కొండల్లో అన్వేషణలో ఉన్న లుక్‌తోపాటు మేకింగ్ విజువల్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.గామి వరల్డ్ వైడ్‌గా మార్చి 8న విడుదల కానుంది. ఈ చిత్రంలో ఎంజీ అభినయ, మహ్మద్ సమద్, దయానంద్ రెడ్డి, హారికా ఇతర కీలక పాత్రలు పోషిస్తుండగా వీ సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.